www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 351 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Saturday, April, 4 , 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి...

### ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
### చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
### ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వా ములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీ సీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడా రు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అ నేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మాతొలి ప్రాధాన్యం అని రేవంత్‌రె డ్డి అన్నారు. ఈ



సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలం గాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూ లల నుండి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్‌వం టివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు.

## మరో మూడు రోజులు పార్లమెంట్..!

### 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం
### మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్య మైన బిల్లులను ఆమోదింపజేసు కునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావే శాలను పొడి గించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యక లాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16నఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుల ను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయం లో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికిపెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహి ంచింది.

### సభలో సమోసాల ధరల గురించి మాట్లాడుతున్నారు...

## రాఘవ్ చద్దాపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఏప్రిల్,3:** పార్లమెంటులో మాట్లాడటానికి అవకాశం వచ్చినప్పుడు దేశం కోసం మాట్లాడాలి కానీ, విమానాశ్రయాల క్యా ంటీన్‌లలో సమోసాల ధర గురించి మాట్లాడటం ఏమిటని రాఘవ్ చద్దాపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాఘవ్ చద్దా లేవనెత్తుతున్న ప్రశ్నలు గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. విమానాశ్రయాలలో సమోసాల ధరలు, టెలికం సంస్థలు రీఛార్జీని నెల రోజులకు బదుల 28 రోజులు ఇవ్వడమేమి టంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోరాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను ఆ పార్టీ తొలగించింది. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ, రాఘవ్ చద్దామధ్య మాటల యుద్ధం సాగతోంది. తానేం తప్పు చేశానని తనను పదవి నుంచి తొలగించారని రాఘవ్ చద్దా ప్రశ్నించారు.




పార్లమెంటులో మాట్లాడటానికి అవకాశం వస్తే దేశం కోసం మాట్లాడాలన్న ఆప్ రాఘవ్ చద్దా మోదీకి వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నారని ఎద్దేవా

## గ్రూప్-1 నియామకాలపై.. సుప్రీం తీర్పు...



### ఎక్స్ వేదికగా స్వాగతించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్3 :** తెలంగాణ గ్రూ ప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్ల ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈతీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉ ద్యోగ నియా మకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్ల కాయలు కాచేలా ఎదురు చూసి,కన్నవారి కష్టంపై ఆధార పడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్ల దీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామ కాలనుఅడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అ ధికారులుగా యువతను భాగస్వాము లను చేశామని వెల్లడించారు.

### లంబాడీల భూములు లాక్కొని జైల్లో పెట్టారు: హరీశ్ రావు



**నారాయణపేట,:** నారాయణపేట జిల్లా బావోజీ జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ ంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. గిరిజనుల సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషినివివరిస్తూ, ప్రస్తుత పాలనలో గిరిజనులకు అన్యాయం జరుగు తోందంటూ మండిపడ్డారు. గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనని, తండాలను గ్రామ పంచా యతీలుగా మార్చి గిరిజనులకు స్వపరి పాలన అందించారని కొనియా డారు.

### రాజకీయాలు వేరు.. గౌరవం వేరు
### ప్రత్యర్థి పాదాలకు నమస్కరించిన

## ఏఐఏడీఎంకే అభ్యర్థి

**గుమ్మడిపూండి,ఏప్రిల్,3:** తమిళనాడు ఎన్నికల నామినేషన్ల పర్వంలో భాగంగా గుమ్మడిపూండి నియోజకవర్గంలో ఒక విలక్షణమైన ఘటన చోటుచేసుకుంది. డీఎంకే-అన్నాడీఎంకే అభ్యర్థులు ముఖాముఖి ఎదురై నప్పుడు, వారి మధ్య ఉన్న గురుశిష్యుల బంధం రాజకీయ విభేదాలను పక్కకు నెట్టింది. వివరాల్లోకి వెళితే... డీఎంకే అభ్యర్థి టీజే గోవిందరాజన్ తన నామినేషన్ దాఖలు చేసి రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి బయటకు వస్తుం డగా,అన్నాడీఎంకే అభ్యర్థి సుధాకర్ నామినేషన్ వేయ దానికి లోపలికి వెళుతున్నారు. గోవిందరాజన్ కనిపించగానే, సుధాకర్ వెళ్ళి ఆయన పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. గోవిందరాజన్ కూడా ఏమాత్రం సంకోచించకుండా సుధాకర్‌ను చిరు నవ్వుతో దగ్గరకు తీసుకుని, ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ ఘటనపై ఆరా తీయగా ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి.గతంలోసుధాకర్, గోవిందరాజన్ వద్ద అనుచరుడిగా పనిచేశారు.



### కేరళలో రేవంత్ రెడ్డి ప్రచారం.. విమర్శలు గుప్పించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్,3:** ఆరు గ్యారెంటీల విషయంలో తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారం సందర్భంగా గొప్పలు పలికారని,ముందు తెలంగాణ లో నూ ఇదే తరహా మాటలు చెప్పే ప్రమా దం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచార ంలో పాల్గొని, బీజేపీపై విమర్శలు గుప్పించారు. అదే సమ యంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ట్లు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ, కేరళ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు.

### ఏడేళ్ల తర్వాత ఇండియాకు

## ఇరాన్ చమురు..




**వాడినార్,ఏప్రిల్,3:** దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఇరాన్ నుంచి ముడిచమురుతో భారత్‌కు వస్తున్న ఓ ట్యాంకర్, చివరి నిమిషంలో తన గమ్యాన్ని చైనాకు మార్చుకుంది. చెల్లింపులకు సంబంధించిన స మస్యల కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న 'పింగ్ షున్' అనే నౌక.. ఇరాన్ ముడి చమురుతో గుజరాత్‌లోని వాడినార్ ఓడరేవుకు రావాల్సి ఉంది. అయితే, ప్రయాణ మధ్యంలో తన మార్గాన్ని మార్చుకు ని, ప్రస్తుతం చైనాలోని డాంగింగ్ రేవుకు వెళుతున్నట్లు షిప్-ట్రాకింగ్ సంస్థ కెప్లర్ వెల్లడించింది. ఈనెల 4నాటికి ఈనౌక వాడినార్‌కు చేరు కోవాల్సి ఉండగా ఈ మార్పు జరిగింది. చెల్లింపుల విషయంలో నిబం ధనలు కఠినతరం కావడమే ఇందుకు ప్రధాన కారణమని కెప్లర్ విశ్లేషకుడు సుమిత్ రిటోలియా అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరిగా 30-60 రోజుల క్రెడిట్ కాకుండా, ఇప్పుడు వెంటనే డబ్బు చెల్లించాలని అమ్మకందారులు కోరుతున్నట్లు సమాచారం. ఈ నౌకలోసుమారు 6 లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఉన్నట్లు అంచనా.

## మార్పు రావాలి

### రేవంత్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి..: జీవన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్,3:** రాష్ట్రంలో రేవంత్ రెడ్డిపాలన ప్రారంభమై రెండేళు కాకముందే "ఈ ప్రభుత్వం పోవాలి.. మార్పు రావాలి" అనే పరిస్థితి ఏర్పడిందని జీవన్ రెడ్డి విమర్శించారు. గతంలో కేసీఆర్ పాలనపై వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ ఇప్పుడు అదే తరహా అసంతృప్తి రేవంత్ ప్రభుత్వంపై కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. తనరాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకే నామినేటెడ్ పద వుల భర్తీలో జాప్యం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేవలం రాజకీయ విమర్శలే తప్ప, పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని జీవన్ రెడ్డి మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణకు కేవలం రూ. 500 కోట్లు ఖర్చవుతాయని, కానీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ నివేదికను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.

### సాండ్ మాఫియా చేతుల్లోకి

## ఇసుక ఆదాయం

### నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి
### బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్

**హైదరాబాద్,ఏప్రిల్3:**ఏప్రిల్3 :తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మా త్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు.

# ఆర్.టి.సి బస్ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే




భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 3. టేకుమట్ల మండల కేంద్రంలో, చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి గ్రామంలో, రేగొండ మండలం కేంద్రంలో పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్ సర్వీసును శుక్రవారం పరకాల ఆర్.టి.సి డిపో మేనేజర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించినారు.అలాగే ఎమ్మెల్యే కొంత దూరం బస్ లో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సర్వీసు టేకుమట్ల నుండి పరకాలకు వయా అంకుశాపూర్, సుబ్బక్కపల్లి ,మొగుళ్ళ పల్లి నుండి వెళుతుందని,చింతకుంట రామయ్య పల్లి నుండి పరకాలకు వయా చిట్యాల, చల్లగరిగె, రేగొండ మరియు రేగొండ మండల కేంద్రంలో రేగొండ నుండి ములుగు వయా జగ్గయ్యపేట గోరికొత్తపల్లి,అబ్బాపూర్ వెళ్లే బస్సు సర్వీసులను ప్రారంభించారు. కావునా ప్రజలు,వ్యాపారస్థులు, విద్యార్ధులు ఈ బస్ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టేకుమట్ల మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ అధికారులు ఆయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# క్రషర్ ఆపాలని దీక్షలో పాల్గొన్న యువ నాయకులు వట్టి కోట కృష్ణ కే విజయ్ చందర్ కర్నాటి కృ

ఆమనగలు ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజా దర్బార్ . రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా క్రషర్ మైనింగ్ పర్మిషన్ తెచ్చుకుంటూ గత కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాల లో బీద హరిజన గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగినది కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత భూములకు రెక్కలు వచ్చినట్లుగా కల్వకుంట చంద్రశేఖర్ పరిపాలనలోవేల ఎకరాల భూమిని అమ్మి సొంత ఆస్తినంటూ ప్రజలకు రైతుబంధు ఉచిత కరెంటు ఉచిత సంక్షేమ పథకాలు వాడుకుని ప్రజలు పనులపై ఇంట్రెస్ట్ లేకఇలాంటి జీవనోపాదులు కల్పించకుండా భూములకు ధరలు పెంచుతూ పనులు చేయనీయక చేసిన కెసిఆర్ ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈనాడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ భూముల పైన ప్రభుత్వ భూముల పైన మైనింగ్ శాఖ ముందు ఉంచుతూ ఎలాంటి విచారణ చేయకుండా ఎస్సీ భూముల పైన పెత్తనం చెలయిస్తూ క్రషర్ మైనింగ్ ఆర్డర్లు వేయడం పైన ప్రజలు ఆందోళనవిచారణ చేయకుండా దౌర్జన్యం ఎంత సమంజసమని ఆకుతోట పెల్లి గ్రామ రైతులు హరిజన అసైన్మెంట్ రైతులు వెంటనే



క్రషర్ మిషన్ పర్మిషన్ రద్దు చేయాలని నిరాహార దీక్షలో వంటి గ్రామ సర్పంచి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఓర్సు శీను సాజిద్ ఒట్టి కోట కృష్ణ కంబాలపల్లి విజయ్ చందర్ కర్నాటి కృష్ణ గడివేముల రంగయ్య మాజీ సర్పంచి రామచంద్రయ్య రాజశేఖర్ బర్ల వెంకటయ్య ప్రజలు మహిళలు నిరాహార దీక్షలో పాల్గొంటూ క్రిషన్ పనులు రద్దు చేయాలని రిలే దీక్ష నిర్వహిస్తున్నారు

# అయిజ మున్సిపాలిటీలో ఘనంగా 'ఇందిరమ్మ' నూతన గృహప్రవేశం

అయిజ ఏప్రిల్ 03,( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకులు నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో కురువ సుజాత రాముడు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు మరియు కౌన్సిలర్ ఎస్. మద్దిలేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి ఇంటిని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మైనర్ బాబు, మహబూబ్ పాషా, సులోచనమ్మ రవీందర్, రాధాకృష్ణ, మాజీ జడ్పీటీసీ చిన్న హనుమంతు, మాజీ సర్పంచ్ భద్రయ్య, రామలింగన్న, మాజీ కౌన్సిలర్ గిత్తల దేవరాజు, కాజా పాల్గొన్నారు. అలాగే 17వ వార్డు ఇన్చార్జ్ మాల గాయత్రి, 11వ వార్డు ఇంచార్జ్ సునీత బసవరాజ్, 18వ వార్డు ఇంచార్జ్ శైలజ డాన్ వీరన్న, సీనియర్ నాయకులు



దేవేంద్ర, డీలర్ హనుమన్న, రఘు, మాల మల్లికార్జున్, మల్లికార్జున్ గౌడ్, చాకలి రమేష్, మైనార్టీ నాయకులు రఫీ, టౌన్ ప్రెసిడెంట్ షాలు, యూత్ ప్రెసిడెంట్ డి. సూర్యచంద్ర, యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఫాతిమాపూర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు




కొత్తూరు,ఏప్రిల్ 03 (ప్రజా దర్బార్): త్యాగం, ప్రేమ, శాంతి కి నిదర్శనం యేసుప్రభువు అని ఫాతిమా పూర్ గ్రామస్తులు అన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్బంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా పూర్ గ్రామంలోని ఫాతిమా మాత ప్రార్ధన మందిరం లో ఫాదర్ సొల్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఫాతిమా పూర్ గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే నుయేసుక్రీస్తు సిలువలో మరణించిన రోజుగా గుర్తుచేసుకుంటూ, ఆయనకు ఆరాధనలు నిర్వహిస్తుంటామని పేర్కొన్నారు. గుడ్‌ఫ్రైడే రోజు ఉదయం 7.గంటలకు సిలువతో ఊరేగింపులో గ్రామం లోని మహిళలు, పెద్దలు, యువకులు యేసుక్రీస్తు ఆరాధనతో ప్రత్యేక ప్రార్ధనల మధ్య ఆశీర్వాదాలు పొందారని తెలిపారు .శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజున లోక పాపములను పోగొట్టుటకు సిలువ ఎక్కి మానవళికి తన ప్రేమను పంచిన కరుణామయుడు యేసు ప్రభువు అని తెలిపారు.యేసు ప్రభువు సిలువ ఎక్కిన రోజున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం గుడ్‌ఫ్రైడే ప్రత్యేకత అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లూర్దు రెడ్డి,అల్విన్ రెడ్డి,బాల్ రెడ్డి,సామ్సన్ రెడ్డి,దిలీప్ రెడ్డి,మర్రెడ్డి,యగా రెడ్డి,సుధాకర్ రెడ్డి,జోసఫ్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి,ఇన్నారెడ్డి, ప్రతాపరెడ్డి, గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నాచారం, ఏప్రిల్ 3(ప్రజాదర్బార్) కాప్రా సర్కిల్ పరిధిలోని కృపా విలాస్‌లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్టాం వాటర్ డ్రెయిన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ డ్రెయిన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాప్రా డివిజన్ పరిధిలోని మణిక్ సాయి ఎన్‌క్లేవ్‌లో రూ. 45 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో రహదారి సౌకర్యం మెరుగుపడేందుకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయిన తరువాత కాలనీవాసులకు రవాణా సౌకర్యం



సులభతరం అవుతుందని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమురయ్య: జిల్లా కలెక్టర్




ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని,దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూమి, భుక్తి,విముక్తి కోసం ప్రజల్లో స్ఫూర్తి నింపారని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కొమురయ్య వీర మరణం పొందడంతో గ్రామల్లోని ప్రజల్లో చైతన్యం కలిగి,తెలంగాణ ఉద్యమాలకు నిజాం పాలనపై పోరాటాలు కొనసాగించడానికి స్ఫూర్తిగా దొడ్డి కొమురయ్య నిలిచారన్నారు.అనంతరం జిల్లాలోని వివిధ బిసి సంఘాల నాయకులు దొడ్డి కొమురమ్య చిత్రపటానికి పూలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ యం.లక్ష్మీనర్సింహ రావు, ఏబీడీసీఓ రవింధర్,జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు డి.మల్లికాంబ, జె.మల్లేష్,కె.రమేష్,యస్. అంజనేయులు,వి.చక్రపాణి, యం.సాంబయ్య,పి.హరీష్, బి.వెంకయ్య మల్లయ్య, యన్.కుమారస్వామి, సిహెచ్. వీరస్వామి,గోప ఫండర్ జిల్లా అధ్యక్షులు కె. పరుశరాములు,మేకల సమ్మయ్య,ఎం కృష్ణమూర్తి ,డి సిద్దయ్య గౌడ్ ,యం.శ్రీనివాస్, కె. మధుసుధన్,ఎన్. సోమయ్య,సిద్ధులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేటట్లు కృషి చేస్తా

## కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ

కోదాడ,ఏప్రిల్ 03(ప్రజాదర్బార్ ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా వార్డు సమస్యల పరిష్కార కృషికై వార్డు ప్రజలు తమ సమస్యలను కౌన్సిలర్ కి విన్నవించుకున్నారు. ప్రజలకు ఫ్రీ కరెంటు బిల్లు, మరియు పెన్షన్లు తమ దృష్టికి వచ్చాయని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తానని,అన్ని సమస్యల మీద దృష్టి సారించి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,మున్సిపాలిటీ అధికారుల సహకారంతో తప్పకుండా అందేటట్లు కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి నేటికి రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయిందని ఆర్థిక సవాళ్ల ను అధిగమిస్తూ గత పాలకుల తప్పిదాలను సరి చేస్తూ సంక్షేమం, అభివృద్ధి



విషయంలో రాజీ పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి ప్రజా ప్రభుత్వం అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ రెవెన్యూ ఆఫీసర్ అనిత,ఇన్చార్జి మాధవి, వార్డు లైన్ మెన్ సురేందర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వాడపల్లి స్టాలిన్, బండమీది మురళి, గౌతమ్,సాయి,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండలంలో గ్యాస్ సంక్షోభం తీవ్రం

**- సిలిండర్లు రాక హోటళ్లు మూత,ప్రజలు నానా ఇబ్బందులు- బుకింగ్ కాకపోవడం,సరఫరా ఆలస్యం--హోటల్ రంగం కుదేలు-టిఫిన్ ధరలు పెరిగి సామాన్యుడికి భారంగా మారిన భోజనం**





ముత్తారం,ఏప్రిల్04(ప్రజాదర్బార్) ముత్తారం మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రరూపం దాల్చింది.సిలిండర్లు సమయానికి అందకపోవడంతో హోటల్ రంగం సంక్షోభంలో పడింది.పలు హోటళ్లలో వంటలు నిలిచిపోగా,కొంతమంది యజమానులు హోటళ్లను తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మండలంలోని పలు హోటల్స్‌తో పాటు సామాన్య ప్రజలు కూడా గ్యాస్ సిలిండర్లు బుక్ కాకపోవడం,బుక్ చేసినా సరియైన సమయానికి అందకపోవడం వలన నానా ఇబ్బందులు పడుతున్నారు.గృహ వినియోగదారులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నారు.కమర్షియల్ గ్యాస్ కొరతతో టిఫిన్ సెంటర్లు,చిన్న హోటళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.కొన్ని చోట్ల టిఫిన్ పదార్థాల సరఫరా తగ్గించగా,మరికొన్ని హోటళ్లు పూర్తిగా మూతపడ్డాయి.ఇక ధరల విషయంలో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది.ఇడ్లీ,దోసెల ధరలు గణనీయంగా పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.తక్కువ ధరలో లభించే ఆహారం కూడా ఇప్పుడు ఖరీదుగా మారింది.గ్యాస్ బుకింగ్ వ్యవస్థలో సమస్యలు మరింత తీవ్రంగా మారాయి.బుకింగ్ చేసినా న్యూ రాకపోవడం,సరఫరా ఆలస్యాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.హోటల్ యజమానులు గ్యాస్ అందకపోవడంతో వ్యాపారం కొనసాగించడం కష్టమైందని,కార్మికులకు జీతాలు ఇవ్వడం కూడా భారంగా మారిందని వాపోతున్నారు. గ్యాస్ సిలిండర్లు అందక హోటళ్లు వరుసగా మూత,బుకింగ్ సమస్యలతో ప్రజలు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు,టిఫిన్ సెంటర్లలో సరఫరా తగ్గింపు--కస్టమర్లకు నిరాశ,ధరల పెరుగుదలతో సామాన్యుడికి తిండి కూడా భారంగా మారింది"సిలిండర్ బుక్ చేసినా రోజులు గడిచినా రావడం లేదు.హోటళ్లలో కూడా తినడానికి సరిగ్గా దొరకడం లేదు.చాలా ఇబ్బందిగా ఉంది"అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం.ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గిపోయింది.ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే హోటళ్లు మూసేయాల్సిందే"అని హోటల్ యజమానులు చెబుతున్నారు.హోటల్స్ మూసివేస్తే మేము బతికేది ఎలా అని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దర్యాపూర్ మోడల్ స్కూల్ అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం

ముత్తారం,ఏప్రిల్03(ప్రజాదర్బార్) ముత్తారం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను సమయానికి,నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన మండలంలోని దర్యాపూర్ గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి రూపాయల నిధులతో కొనసాగుతున్న పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటికే ఆమోదం పొందిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని,అంచనాలు అందిన వెంటనే అవసరమైన నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పనుల్లో ఎటువంటి




అలసత్వం లేకుండా,నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి



బోధన్, ఏప్రిల్ 3(ప్రజాదర్బార్): సాలూర మండల కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. నిజామ్ దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి బానిస సంకెళ్ల నుండి ప్రజలకు విముక్తి కల్పించిన మహోన్నత వ్యక్తి కొమురయ్య. బడుగు బలహీన వర్గాల రైతాంగ పోరాటయోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాలూర సర్పంచ్ సొక్కశీ లావణ్య రవి, మందర్న సర్పంచ్ రావుబా గంగాధర్, ఫతేపూర్ ఖాజాపూర్ సర్పంచ్ లు నూర్ హైమద్, చింతం నాగయ్య, సాలూర బోధన్ మండలాల కురుమ సంఘం అధ్యక్షులు మేడి రవి, సహకార సంఘం అధ్యక్షులు దేవరావు, ఖాజాపూర్ ఉప సర్పంచ్ చిద్రపు శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఇల్తెపు గంగారం, సాలెన్ సంజీవ్, సాంబాజి, శెట్టిగొండ, రాకెల్వర్ రమేష్, దేవేందర్, భూమయ్య, సురేష్, సాయికుమార్, శ్రీనివాస్, సిద్దు గోండ, పీరుగొండ, సాయిగొండ, మల్లేష్, సాయిలు, రాజు, పోశెట్టి కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా వెనగంటి ప్రకాష్..




ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ 03: బీ.ఆర్.ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా 49వ వార్డు కౌన్సిలర్ వేనగంటి ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మాజీమంత్రి జోగురామన్న ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేశారు. బీ.ఆర్.ఎస్ ఫ్లోర్ లీడర్ గా ఆయనను నియమించాలని, మున్సిపల్ కమిషనర్ కు, చైర్ పర్సన్ కు లేఖ రాశారు. పట్టణ పరిధిలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు కౌన్సిల్ లో అత్యంత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనకు తోటి కౌన్సిలర్లు అభినందనలు తెలియచేశారు. పట్టణాభివృద్ధికి గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఈ సందర్భంగా మాజీమంత్రి జోగురామన్న అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత కౌన్సిల్ లోనూ అభివృద్ధికే బీ.ఆర్.ఎస్ కౌన్సిలర్లు పాటు పడాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించడంతో పాటు... పట్టణాభివృద్ధికి తీసుకునే కీలక నిర్ణయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్, అన్నెల వసంత్, ఆత్రం వెంకటేష్, డాక్టర్ గౌస్ , సలీమ్,అనిల్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు..

## చేవెళ్లలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

చేవెళ్ల, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్):చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ వీరయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు పి. సబితా ఇంద్రారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రేరణగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం సాధనకు ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నత్తి కృష్ణ రెడ్డి, కనకమామిడి మల్లా రెడ్డి, పెంజర్ల అనంత రెడ్డి, తలారి యాదయ్య, బేగరి నర్సిములు, చందు, గుండాల రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు.

టేకులపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్):టేకులపల్లి మండల పరిధిలోని సులానగర్,మార్నేని అర్లయ్య, టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ జి రాజు రామ్ చందర్ గుడ్ ఫ్రైడే వేడుకలు చర్చిలలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సులానగర్ గ్రామంలో ఆర్సిఎం చర్చి ఫాదర్ మార్నేని అర్లయ్య ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా సిలువ యాత్ర నిర్వహించారు .అనంతరం ఆయా చర్చీలలో గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గుర్తు చేశారు.ఏసుక్రీస్తు సిలువలో వ్రేలాడుతూ పలికిన ఏడు మాటలపై వివరించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో క్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండేటి బసవయ్య,అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి , కొప్పుల ఫ్రాన్సిస్,ఉండేటి ధర్మరాజు, బల్లెం సురేష్, చింతమల్ల రాములు, కర్లపూడి నాగయ్య,సామ్యేల్, బాబురావు,చింతా నరేష్ చింత కోటేష్,కంగాల జెర్మియా, శ్యాం బాబు,వెంకటేశ్వర్లు, యువరాజు, ప్రసాద్, సోనీ, దేవమ్మ, అరుణ,మణెమ్మ, లూథియా, సుగుణ, విజయశాంతి, నీలా, భాను, కళావతి,అవంతిక, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం నిద్రలేవగానే బల్లి కనిపిస్తే ఏమవుతుందో తెలుసా..?

# ఇది అదృష్టమా లేక దురదృష్టమా?

కొత్తూరు, ఏప్రిల్ 03 (ప్రజా దర్బార్): చాలామంది ఇంట్లో బల్లిని చూడగానే భయపడతారు లేదా అసహ్యించుకుంటారు. కానీ జ్యోతిష్య, శకున శాస్త్రాల ప్రకారం బల్లి మనకు కనిపించే సమయం, విధానం మన భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని పండితులు చెబుతుంటారు. హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం, జంతువులు, కీటకాలు మనకు కనిపించే విధానాన్ని బట్టి కొన్ని శకునాలు ఉంటాయని నమ్ముతారు. మరీ ముఖ్యంగా ఉదయాన్నే బల్లిని చూడటం వెనుక ఉన్న రహస్యాలేంటో చూద్దాం.హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం, జంతువులు, కీటకాలు మనకు కనిపించే విధానాన్ని బట్టి కొన్ని శకునాలు ఉంటాయని నమ్ముతారు. శకున శాస్త్రం ప్రకారం, ఉదయం నిద్రలేవగానే గోడపై ఉన్న బల్లిని చూడటం చాలా మంచిది. ఇది మీరు చేపట్టబోయే పనుల్లో విజయం లభిస్తుందని చెప్పడానికి ఒక సూచన.నిద్రలేవగానే బల్లి కనిపిస్తే అకస్మాత్తుగా ధన లాభం కలిగే అవకాశం ఉందని నమ్ముతారు. బల్లి గోడపై కింది నుండి పైకి పాకుతూ కనిపిస్తే, అది మీ ఉద్యోగంలో ప్రమోషన్ లేదా వ్యాపారంలో లాభాలకు సంకేతం. పురాణాల ప్రకారం బల్లిని లక్ష్మీదేవికి ప్రతిరూపంగా భావిస్తారు. అందుకే కొన్ని ప్రాంతాల్లో బల్లి కనిపిస్తే నమస్కరించుకునే ఆచారం కూడా ఉంది.ఇకపోతే, అన్ని వేళలా బల్లి కనిపించడం శుభం కాదు. కొన్ని సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలి. బల్లి గోడపై నుండి కిందికి వేగంగా పాకడం చూస్తే, అది ధన నష్టానికి లేదా పనుల్లో ఆటంకాలకు సంకేతం కావచ్చు. శరీరంపై బల్లి పడటంపై ప్రత్యేకమైన బల్లి శాస్త్రం ఉంది. కుడి భాగంపై పడితే ఒక రకమైన ఫలితం, ఎడమ వైపు పడితే మరో ఫలితం ఉంటుందని చెబుతారు.రెండు బల్లులు పోట్లాడుకోవడం చూస్తే, అది బంధువులతో లేదా మిత్రులతో గొడవలకు సూచిక. శాస్త్రీయంగా బల్లులు క్రిమి కీటకాలను తింటూ పర్యావరణానికి మేలు చేస్తాయి. ఆధ్యాత్మికంగా చూస్తే, బల్లి కనిపించడం అనేది మనలో ఒక రకమైన అప్రమత్తతను పెంచుతుంది. ఇలాంటి శకునాలపై నమ్మకం అనేది పూర్తిగా మీ వ్యక్తిగత విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది.అలాగే ఉదయం లేవగానే ఆవును చూడటం చాలా మంచిది. ముఖ్యంగా గోమాత, తల్లి పాలు తాగుతున్న లేగ దూడ విగ్రహం. ఆవును చూడటం వలన అదృష్టం కలిసి వస్తుందని చెబుతున్నారు పండితులు. ఇది ఇంటిలో ఆనందం, శ్రేయస్సును, చేసే పనుల్లో విజయాన్ని కూడా సూచిస్తుందంట. అందువలన ఎవరు అయితే లేచిన వెంటనే గోమాత ను చూస్తారో వారు చాలా



అదృష్టవంతులు. ఎవరు అయితే ఉదయం లేచిన వెంటనే నెమలి కన్నుల చిత్రాలు లేదా, పువ్వులను చూస్తారో వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఆ రోజు అనుకోని విధంగా ప్రయోజనాలు పొందుతారు అని చెబుతున్నారు జ్యోతిష్య శాస్త్ర నిపుణులు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాల కోరు..

## వాస్తవాలను వక్రీకరిస్తూ, చంద్రబాబు పాట పాడుతున్నాడు...

### –ఒంటెద్దు నరసింహారెడ్డి



పజాదర్బార్ .నేరేడుచర్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చరిత్రను వక్రీకరించి వాస్తవాలను దాచి, పచ్చి అబద్ధాలు రాజ్యసభలో మాట్లాడినాడు తెలంగాణలోని ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రలో విలీనం చేయడం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉంది అంటున్నారు అది అబద్ధం.. కిషన్ రెడ్డి ఏడు మండలాల విలీనం చట్టంలో ఉంటే మీ ఎన్డీఏ ప్రభుత్వం లిమే 29, 2014 ఆర్డినెన్స్‌లి ఎందుకు తీసుకొచ్చారు తమరు జవాబు చెప్పాలి? వాస్తవం ఏమిటి! ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం బిల్లు 10.02. 2014లో రాజ్యసభ లో ఆమోదం పొందింది మార్చి 30, 2014 నగెజిట్ నోటిఫికేషన్ రాష్ట్రపతి ఆమోదంతో వచ్చింది తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో 63 సీట్లు సాధించింది అక్కడ ఏపీలో చంద్రబాబు నాయుడు విజయం సాధించాడు అది దీఫీా తో పొత్తు (చీణూా) అలాగే నరేంద్ర మోడీ కూడా బిజెపి 2014లో లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించింది అయితే తెలంగాణ ఫార్మేషన్ డే / అప్పాయింటెడ్ జూన్ 2 ,2014 గా కేంద్రం ప్రకటించింది మోదీ మే 26, 2014 నాడు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశాడు వెంటనే చంద్రబాబు రంగంలోకి దిగి, మోడీ తో లాలూచీపడి ఏడు మండలాలను తెలంగాణ నుంచి ఆంధ్రలో విలీనం చేస్తేనే, ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తాను లేకుంటే చేయనని చెప్పాడు కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా జూన్ 2, 2014 నాడు ప్రమాణస్వీకారం చేశారు కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి ముందే, ఏడు మండలాలను ఏపీలో విలీనం చేయాలని కుట్రలో భాగంగానే మే 29 2014 నాడు ఏడు మండలాల విలీనం ఆర్డినెన్స్ తెచ్చారు ఈ ఆర్డినెన్స్ రాగానే కెసిఆర్ తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చి, నిరసన తెలిపారు ఆ తర్వాత చంద్రబాబు జూన్ 8, 2014,నాడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు వాస్తవాలు ఈ విధంగా చరిత్రలో ఉంటే, కిషన్ రెడ్డి ఏడు మండలాల విలీనం చట్టంలో ఉందని కెసిఆర్ అనుమతితోనే జరిగిందని పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడు దీన్ని తెలంగాణవాదులు మేధావులు, తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండించాల్సిందిగా విజ్ఞప్తి

## డ్రైనేజ్ పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే



నందిగామ ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని చంద్రయన్ గూడ గ్రామంలో మురుగు కాలువ పనులు ప్రారంభ కార్యక్రమానికి సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.స్థానిక నేతలతో కలిసి పూజలు నిర్వహించి పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే గ్రామపంచాయతీ నిధులతో వార్డు మెంబర్ చెరసాని సుమలత నర్సింహులు నేతృత్వంలో మురుగు కాలువ పనులు సాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,చంద్రయన్ గూడ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిటిల్ స్కాలర్ వార్షికోత్సవం భవాని గార్డెన్ లో. నిర్వాహకులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రముఖులు

ఆమనగలు ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజా దర్బార్ .. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని లిటిల్ స్కాలర్ వార్షికోత్సవ సందర్భంగా ఆమనగల్ పట్టణంలో తనదైన శైలిలో ప్రత్యేకంగా ఉపాధ్యాయులు నుండి విద్యా బోధన చేయడం జరుగుతుందని ఆమనగల్ మండలంలో ప్రతి సంవత్సరం మంచి ర్యాంకులు సాధిస్తూ చదువుకున్న విద్యార్థులను పై చదువులకు పంపించడం జరుగుతుందని అటువంటి నిర్వాకులు సుదర్శన్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు ప్రత్యేక నృత్యాలతో ప్రత్యేక శిక్షణలో విద్యను అభ్యసించుటలో ప్రత్యేక తరహాలో ఆటపాటల యందు డాన్స్ ల ద్వారా ప్రత్యేక విధానం బోధించడం జరుగుతున్నదని నిర్వాహకులు చుక్క అల్లాజి, జిల్లెల్ల సుజాత సుదర్శన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఈర్ల పెల్లి శ్రీశైలం కార్యక్రమంలో పాల్గొన్నవారు




మున్సిపల్ చైర్మన్ ప త్య నాయక్ ఐ ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## భద్రాద్రి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం

పాల్వంచ ప్రజాదర్బార్ ఏప్రిల్ 3:పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం శ్రీ లలితకామేశ్వర స్వామి (శివాలయం)ఆలయం కమిటి తరుపున ఇటీవల నూతనంగా ఎనన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మొదల్కర్ ను ఘనంగా సన్మానించారు. ముఃదుగా ఒక మొక్కను అశీదచేసి, పండ్లు, స్వీట్స్ అందచేసి, శాలువా తో సన్మానించారు. భవిష్యత్తు లో మరిన్ని పదవులు అధిరోహించి మన పాల్వంచ వాసిగా కీర్తి ప్రతిష్టలు నలుదిశలా వ్యాపింప చేయాలని ఆకాంక్షించారు. సన్మానం చేసిన వారిలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, ఆలయ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, సంగ్లోత్ రంజిత్, గంధం యాదగిరి, పోసారపు శ్రీను, జర్పుల లిఃగ్యా నాయక్,ఫారెస్ట్ శంకరన్నలు వున్నారు.

# అంగరంగ వైభవంగా వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం...

### --భక్తులతో కళకళలాడిన కొండారెడ్డిపల్లి --కేశంపేట మండలంలో ఆధ్యాత్మిక ఉత్సాహం... --ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



షాద్ నగర్ ఏప్రిల్ 03(ప్రజాదర్బార్):–కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వీరనాగమ్మ మాత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, ప్రాంత ప్రజల శ్రేయస్సు, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, యువత సన్మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చి ఆశీస్సులు పొందారు. గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తి భావంతో నింపారు. ఈ కార్యక్రమంలో త్రిప్పిశెట్టి సుదర్శన్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, కర్నెకోట వంశ భక్త బృందం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహనీయుల జ్ఞాన దీక్ష ప్రారంబం

కద్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 03 : ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కద్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక మరియు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలను నిర్వహించి మహనీయుల జ్ఞాన దీక్ష శుక్రవారం ప్రారంభించారు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ళ రాఘవేందర్ మహనీయుల మాసం సందర్భంగా వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మాధవులు సంఘం సభ్యులు క్యామ మహేష్ కావలి కుమార్ మహనీయుల జ్ఞాన దీక్ష చేపట్టారు

IIRM HOLDINGS

ఐఐఆర్ఎం హోల్డింగ్స్ ఇండియా లిమిటెడ్
(గతంలో సుదేవ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గా పిలువబడేది)
CIN: L70200TS1992PLC189999
నమోదిత కార్యాలయం: 5వ అంతస్తు : Ashoka My Home Chambers, Sindhi Colony, SP Road, Begumpet, Secunderabad, Hyderabad, Telangana, India, 500003
వెబ్‌సైట్: www.iirmholdings.in ఈమెయిల్: cs@iirmholdings.in
టెలిఫోన్: 91 8447772518

వాటాదారులకు ప్రకటన

ఐఐఆర్ఎం హోల్డింగ్స్ ఇండియా లిమిటెడ్ యొక్క భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనలను తిరిగి సమర్పించడానికి ప్రత్యేక అవకాశం.
(Special Window)
తేదీ జూలై 02, 2025 నాటి SEBI సర్క్యులర్ సంఖ్య SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 మరియు తేదీ జనవరి 30, 2026 నాటి SEBI సర్క్యులర్ సంఖ్య HO/38/13/11(2)2026-MIRSD-POD/I/3750/2026 అనుసరించి, IIRM Holdings India Limited ("కంపెనీ") వాటాదారులకు ఈ క్రింది విషయాలు తెలియజేయడమైనది:
ఏప్రిల్ 01,2019కి ముందు సమర్పించబడి, లోపాల కారణంగా తిరస్కరించబడిన/వెనక్కి పంపబడిన/పరిగణించబడని భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనలను తిరిగి సమర్పించేందుకు వీలుగా, జూలై 07, 2025 నుండి జనవరి 06, 2026 వరకు ఒక ప్రత్యేక అవకాశం (Special Window) కల్పించబడింది.
ఏప్రిల్ 01,2019కి ముందు విక్రయించబడిన/కొనుగోలు చేయబడిన భౌతిక సెక్యూరిటీల బదిలీ మరియు డీమ్యాటీరియలైజేషన్ (కాగితపు రూపం నుండి ఎలక్ట్రానిక్ రూపంలోకి మార్చడం) కోసం–గతంలో తిరస్కరించబడిన/వెనక్కి పంపబడిన/పరిగణించబడని అభ్యర్థనలతో సహా–ప్రస్తుతం ఫిబ్రవరి 05, 2026 నుండి ఫిబ్రవరి 04, 2027 వరకు ఒక కొత్త ప్రత్యేక అవకాశం కల్పించబడింది. ఈ ప్రత్యేక విండో (Special Window) పరిధిలోకి వచ్చే అర్హత కలిగిన సెక్యూరిటీలన్నీ కేవలం డీమెటీరియలైజ్డ్ (demat) విధానంలో మాత్రమే బదిలీ చేయబడతాయి. బదిలీ గ్రహీత యొక్క డీమ్యాట్ ఖాతాలో అవి జమ అయిన తేదీ నుండి, వాటిపై ఒక సంవత్సరం పాటు 'లాక్–ఇన్' (విక్రయ నిషేధం) నిబంధన వర్తిస్తుంది. ఈ బదిలీ ప్రక్రియ కోసం, బదిలీ గ్రహీత నిర్దేశిత పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది; వీటిలో అసలు వాటా ధృవపత్రాలు (share certificates), ఏప్రిల్ 01, 2019కి ముందు అమలు చేయబడిన బదిలీ పత్రం (transfer deed), KYC పత్రాలు, తాజా Client Master List (రెండు నెలల కంటే పాతది కాకూడదు), మరియు SEBI నిర్దేశించిన నమూనాలో రూపొందించిన 'Undertaking-cum-Indemnity Bond' (హామీ మరియు నష్టపరిహార పత్రం) వంటివి ఉంటాయి.
వాటాదారులు తమ అభ్యర్థనలను, అవసరమైన పత్రాలతో సహా, కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (RTA) అయిన కింది సంస్థకు సమర్పించవచ్చు: Beetal Financial & Computer Services Private Limited, Beetal House, 3rd Floor, 99, Madangir, Behind LSC,New Delhi - 110062.
ఈమెయిల్: beetalrta@gmail.com
వాటాదారులు పై విషయాలను గమనించి, తమకు వర్తించినట్లయితే, ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది.

IIRM Holdings India Limited తరపున
Sd/-
పూజా గౌర్
(కంపెనీ సెక్రటరీ మరియు కంప్లయన్స్ ఆఫీసర్)
సభ్యత్వ సంఖ్య: F13333

స్థలం: హైదరాబాద్
తేదీ: 04/04/2026

# దేవరంపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు...

చేవెళ్ల,ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్): అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ భవిష్యత్తులో మరింత తీవ్ర పోరాటాలు కొనసాగిస్తుందని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ పేర్కొన్నారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక ఉద్యమాల్లో ఎమ్మార్పీఎస్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. మాదిగల కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం, ప్రస్తుతం అన్ని పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగుతోందని వివరించారు. పాలకులు, ప్రతిపక్షాలు విస్మరించిన సమస్యలను ఎజెండాగా తీసుకుని ప్రజలకు అనేక సంక్షేమ ఫలితాలను అందించడంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, పింఛన్లు, రేషన్ బియ్యం పెంపు వంటి అంశాలపై జరిగిన పోరాటాలు ప్రజలకు మేలు చేకూర్చాయని తెలిపారు. పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో దేవరంపల్లి గ్రామానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా ఎర్రవల్లి బిక్షపతి మాదిగ, ఉపాధ్యక్షులుగా ఎర్రవల్లి రమేష్ మాదిగ, కార్యదర్శిగా గడ్డమీద శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మెత్తల నరసింహులు మాదిగ, కోశాధికారిగా బండమీది శివయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా బండమీది నవీన్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కడమూరి నరేందర్, హైతబాద్ బాలు, హైతబాద్ యాదయ్య, బండమీది ప్రవీణ్, బేగర జంగయ్య, ఎర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## “హాయ్” అని మెసేజ్ పంపితే చాలు..

# ఇక ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ లోనే!

**-వివిధ శాఖల సర్వీసులన్నీ వాట్సాప్?తో లింక్-ఇప్పటికే మీ సేవ సర్వీసులు, టెన్త్, ఇంటర్ హాల్ టికెట్స్ కూడా ఇష్యూ- త్వరలోనే పలు పథకాలకూ ప్లాన్- రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డుల హాల్ టికెట్స్ ఇచ్చేలా ఏర్పాట్లు ఒక్క నంబర్ 80969 58096 సేవ్ చేసుకుంటే చాలంటున్న ఆఫీసర్లు.**

కొత్తూరు, ఎప్రిల్ 03 (ప్రజా దర్బార్): డిజిటల్ విప్లవంతో ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకే తీసుకువచ్చేలా రాష్ట్ర సర్కార్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మీ సేవ సౌకర్యలు, ఇంటర్, పది పరీక్షల హాల్ టికెట్స్ వాట్సాప్ లో అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. ఒక్కొక్కటి వివిధ శాఖల సర్వీసులను కూడా వాట్సాప్ లింక్ చేస్తోంది. దీంతో ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సర్వీసు లింక్ ఒక్క వాట్సాప్ మెసేజ్ తో ప్రత్యక్షం కానుంది. రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డులు కూడా భవిష్యత్తులో ఈ మార్గాన్ని అనుసరించేలా ప్రణాళికలు జరుగుతున్నాయి. దీంతో అటు ఇంటర్నెట్ సెంటర్లు, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరిగే పని లేకుండా కేవలం ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో పనులు చక్కబెట్టుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా 80969 58096 అనే నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి సేవలను కేంద్రీకృతం చేశారు. గతంలో వివిధ విభాగాలకు వేర్వేరుగా ఉన్న పోర్టల్ల గందరగోళానికి స్వస్తి పలుకుతూ ఈ ఏకీకృత విధానాన్ని తెచ్చారు. ప్రజా ఫిర్యాదుల నుంచి సర్టిఫికెట్ల వరకు అన్నింటినీ ఒకే గొడుగు కిందకు చేర్చి విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. ఇది కేవలం సమాచారం కోసమే కాకుండా ప్రత్యక్ష సేవలు పొందే వేదికగా మార్చారు. ఇటీవలే వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఈ వాట్సాప్ నంబర్ ద్వారా జారీ చేశారు. కేవలం రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, పేరు ఎంటర్ చేయగానే సెకన్ల వ్యవధిలో పీడీఎఫ్ రూపంలో హాల్ టికెట్ డౌన్‌లోడ్ అయింది. సాంకేతిక లోపాలు తలెత్తకుండా అత్యంత పటిష్టమైన సెక్యూరిటీ ప్రమాణాలతో ఈ డేటాను అనుసంధానం చేశారు. రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డులు కూడా భవిష్యత్తులో ఈ మార్గాన్ని అనుసరించేలా ప్రణాళికలు జరుగుతున్నాయి. కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ఫలితాలను సైతం ఇదే నంబర్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ఇప్పటివరకు లక్షలాది మంది ఈ నంబర్‌ను సేవ్ చేనుకుని తమ అవసరాల కోసం వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ సందేశాలు, అలర్టు కూడా ఇకపై అధికారికంగా ఇదే వాట్సాప్ ఖాతా ద్వారా పౌరులకు చేరువవుతాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ విధానం ద్వారా మీ సేవ పోర్టల్‌లో లభించే దాదాపు అన్ని సేవలను పొందవచ్చు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల స్థితిగతులను తెలుసుకోవడం నుంచి మున్సిపల్ పన్నుల చెల్లింపు వరకు సాధ్యమవుతుంది. వీటితో పాటు రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాలు వంటి కీలక శాఖల సమాచారాన్ని అరచేతిలో ఉంచుకునే వీలు కల్పించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులే ప్రభుత్వంతో సంభాషించే అవకాశం ఉంటుంది. కేవలం ‘హాయ్’ అని మెసేజ్ పంపితే చాలు వివిధ ఆప్షన్లతో కూడిన మెనూ ప్రత్యక్షమై మార్గనిర్దేశం చేస్తుంది. దీంతో సమయం ఆదా అవ్వడమే కాకుండా ప్రభుత్వ యంత్రాంగంపై పని ఒత్తిడి కూడా గణనీయంగా తగ్గుతుంది. అవినీతికి తావు లేకుండా ప్రతి అప్లికేషన్ ట్రాకింగ్ విధానం ద్వారా వేగంగా పనులు పూర్తయ్యేలా చూస్తున్నారు. వచ్చే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఈ వాట్సాప్ చాట్‌బాట్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, అర్హతను తనిఖీ చేయడం సులభం కానుంది. రేషన్ కార్డుల జారీ, పెన్షన్ల వివరాలు కూడా లబ్ధిదారులు తమ మొబైల్ నుంచే నిశితంగా పరిశీలించవచ్చు. ప్రభుత్వం నుంచి అందే నగదు బదిలీ సమాచారం కూడా ఎప్పటికప్పుడు మెసేజ్ రూపంలో వచ్చేలా ప్లాన్ చేశారు. ప్రతి పౌరుడికి ఒకే నంబర్‌తో అన్ని సేవలు అందేలా ‘వన్ స్టాప్ షాప్’ విధానాన్ని అమలు చేస్తున్నారు. డిజిటల్ అసిస్టెంట్ తరహాలో ఈ వాట్సాప్ నంబర్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తుంది.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి

# మనందరికీ ఆదర్శం:జిల్లా కలెక్టర్

మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 3: ( ప్రజా దర్బార్ )దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంఅని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , సంఘ నాయకులు యాదగిరి,తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన



నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , బీ.సీ సంఘాల ప్రతినిధులు, ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు..

## నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అధికారులు..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 3: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, బహుజన ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్రలను జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా స్మరించుకోవడం తో పాటు నేటి తరానికి తెలియజేసే అవకాశం లభిస్తుందన్నారు. బిసి సంక్షేమం, అభివృద్ధి పనులకు ప్రభుత్వం అనేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.



దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి సోనియా, పట్టణ తహసిల్దార్ సంపత్ శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీనివాస్, వివిధ బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన. టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ వాహనదారులను పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



ఆమనగలు ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజా దర్బార్ .. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని మున్సిపాలిటీలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ విధి నిర్వహణ చేయుట మరియు విధిగా రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఒక ట్రాఫిక్ స్టాలు నామమాత్రపు గా ఉన్నది ట్రాఫిక్ పోలీసులు సంచార పోలీసులుగా రోడ్ లో సంచారం చేస్తున్నారు కానీ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎలాంటి ఆక్సిడెంట్లు కాకుండా నియమాలు ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పిస్తూ విధి నిర్వహణ చేయాలి కానీ రాజీవ్ చౌరస్తాలో రోడ్ లో విధులు నిర్వహించక సంచార వాహనంలో పనులు చేస్తున్నారని పట్టణవాసులు వాహనదారులు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులను రాజీవ్ చౌరస్తాలో విధిగా ఒక కానిస్టేబుల్ను డ్యూటీలో ఉంచాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వారి ప్రాణాలను కాపాడే వారవుతారని ట్రాఫిక్ ఉన్నత అధికారులకు పోలీస్ శాఖకు ప్రజలు విన్నవిస్తున్నారు ప్రజా దర్బార్ న్యూస్ ఆమనగల్



# మండలంలో రేవంత్ పరిపాలన 99 రోజుల ప్రజా పరిపాలన గ్రామసభలు విజయవంతం

## ఆమనగల్ మండలంలో ఆకుతోట పెల్లి 304 సర్వే నెంబర్ లో క్రషర్ పనులు ఆపాలని గ్రామ సభలో తీర్మానం

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజా దర్బార ఆమనగల్ మండలంలో పలు గ్రామాల్లో 99 రోజుల ప్రజా పాలనలో రేవంత్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందున్న కార్యక్రమంలో తెలంగాణ గీతం పాడి అన్ని గ్రామాల్లో ప్రారంభించడం జరిగినది ప్రభుత్వం అనుకున్న పద్ధతిలో గ్యారెంటీన్లు అమలు చేయడం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సలమున్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం బీదవారికి అర్హత ఉన్నవారికి రేషన్ కార్డు మంజూరు చేయడం 200 యూనిట్లు ఉచిత కరెంటు బీదవారికి ఇవ్వడం జరిగిందని సభలో తెలియజేశారు గ్రామంలో ఉన్న సమస్యలు భగీరథ మిషన్ నీరు సక్రమంగా అన్ని వార్డులో సప్లై కావడం లేదని గ్రామ పెద్దలు సభలో ఆకుతోటపల్లి గ్రామసభలో తెలియజేయడం జరిగినది నీటి సప్లై కొత్త కలెక్షన్లు గ్రామపంచాయతీ పర్మిషన్తో ఇష్టార్పంగ ఇష్టానుసారంగా నల్ల కనెక్షన్లు ఇవ్వరాదని సభలో గ్రామ సర్పంచ్ దృష్టికి ప్రజలు తెలియజేశారు రైతు సమస్యలు ఆకుతోట పెల్లిలో 1640 మంది రైతులు ఉన్నారని రైతు రిజిస్ట్రేషన్లు 450 మంది చేసుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని గ్రామ ఏవో భూదేవి సభకు తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను పట్టాలు ఇచ్చిన రైతులకు తెలియజేయకుండా అక్రమ క్రషర్ పర్మిషన్లు ప్రభుత్వ భూములలో దేవాలయ నిర్మాణాలు క్రషరు పర్మిషన్లు ఎస్సీల భూములనే టార్గెట్ చేస్తున్న ప్రభుత్వమని ఎస్సీలు గ్రామసభలో ఆరోపించారు మా మా భూముల జోలికి వస్తే ఖబడ్దార్ ప్రభుత్వాన్ని గ్రామ యువకులు ప్రజలు నాయకులు హెచ్చరించారు ప్రభుత్వం ఇస్తే మంచిగుండదని బీద రైతులకు అన్యాయం జరుగుతుందని క్రషర్ పనులు ఆపాలని గ్రామ సభలో ప్రజలు తీర్మానం చేశారు కార్యక్రమంలో సర్పంచ్ ఏ సమస్య



అయినాను మా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే సమస్య పరిష్కరించడం జరుగుతుందని నేలపట్ల నరేందర్ రెడ్డి సభకు తెలియజేశారు ప్రాథమిక సెంటర్ సెంటర్లో షుగర్ బీపీ మిషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సభలో తెలియజేశారు కార్యక్రమంలో పాలకమండలి ఉప సర్పంచ్ ఓర్సు శ్రీనివాసులు మనం విజయ్ కే బాలు నరసింహ సాలమ యువ నాయకులు వట్టి కోట కృష్ణ రాజశేఖర్ కోఆప్షన్ నెంబర్ హాజీ ఎక్స్ ఎంపిటిసి రాములుసాయిలు జీకే లాజర్ వనం కృష్ణ విజయ చందర్ ఎక్స్ సర్పంచ్ రామచంద్రయ్య అధికారులు పంచాయతీ సెక్రెటరీ వినోద్ భూదేవి ఏవో జిపిఓ శివకుమార్ సి సి రాములు అంగన్వాడీలు సువర్ణ విజయలక్ష్మి ఆశ లక్ష్మి గ్రామ సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నారు అన్ని గ్రామాల్లో గ్రామసభలు విజయవంతం పోలేపల్లి వెంకటయ్య సింగంపల్లి సత్యనారాయణ రామంతల శీను నాయక్ చింతలపల్లి కొప్పు యాదయ్య అన్ని గ్రామాల సర్పంచులు పంచాయత్ సెక్రెటరీ గ్రామసభ నిర్వహించారు

## ఆలయాల అభివృద్ధికి

# రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి

**- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్03 (ప్రజా దర్బార్): ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి నిరంతర కృషితో పని చేస్తోందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని



తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Saturday, April, 4 , 2026

# మీ సేవ కేంద్రాల్లో ...సర్వీసు ధరలు పెంపు

**జీవో జారీ చేసిన ప్రభుత్వం- అన్ని సర్వీసులపై దాదాపు 50 శాతం ధరల పెంపు.- ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రూ.80 రుసుము- జనన ధ్రువీకరణపత్రం ప్రింట్ ఇవ్వడానికి రూ.62 రుసుము.**

కొత్తూరు, ఎప్రిల్ 03 (ప్రజా దర్బార్): మీ సేవ కేంద్రాల్లో సర్వీసు ధరలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని సేవలపై దాదాపు 50 శాతం ధరలు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. ఇకపై ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రూ,80 రుసుము వసూలు చేయనుంది. జనన ధ్రువీకరణపత్రం ప్రింట్ ఇవ్వడానికి రూ,62 రుసుము చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వం సర్వీసుల ప్రాముఖ్యతను ఆధారంగా తీసుకుని వాటిని వివిధ కేటగిరీలుగా విభజించింది. గతంలో రూ,35 నుంచి రూ,45 మధ్య ఉన్న ప్రాథమిక ధృవీకరణ పత్రాల ధరను రూ,62కు పెంచింది. మేజర్ సర్టిఫికెట్లు, ఇతర దరఖాస్తుల ధరను రూ,45 నుంచి రూ,60 ఏకంగా రూ,80కి పెరిగింది. బయోమెట్రిక్, ఫార్మర్? రిజిస్ట్రీ, త్రైమాసిక పన్ను చెల్లింపు, కోర్టు కేసు సమాచార ఈకేవైసీ, ఆర్?టీఏ డీఎల్? పేమెంట్ తదితరాల వంటి సేవల ధరలు కూడా రూ. 10, 20 నుంచి రూ. 18, 35 వరకు సవరించారు. మీ సేవ మొత్తం మూడు రకాల సేవలను అందిస్తోంది. వాటిలో కేటగిరి, ఏ, కేటగిరి,బీ, టాప్? బిల్? పేమెంట్స్?గా వర్గీకరించారు. అధికారక నిబంధనల ప్రకారం మీ సేవలో పత్రాలు తీసుకోవాలంటే దరఖాస్తు చేసుకున్న ఏడురోజుల నుంచి 45 రోజుల పాటు వేచి చూడాల్సిందే. కొంతమంది అధికారులు మాత్రం కేవలం రెండు, మూడు రోజుల్లోనే అందిస్తున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాలతో కొంతమందికి పత్రాలు అందించడానికి తీవ్ర జాప్యమవుతోంది. దీంతో వారు ఆఫీసుల చుట్టూ తిరగడం, ఒపిక నశించి సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితి రాకుండా చూసుకుంటే మంచిదని అధికారులు సూచిస్తున్నా రు. మీ సేవ సర్వీసుల ధరలు పెంచడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేటగిరి,ఏలోని సేవలకు రూ,62 రుసుము చెల్లించాలి. అందులో 3 రకాల సేవలున్నాయి.పునఃజారీ ధృవీకరణ పత్రం,ఎన్?క్యుమ్?బ్?రెన్స్? సర్టిఫికెట్,బర్త్? సర్టిఫికెట్ ప్రింట్ లు ఉంటాయి. ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రంనివాస ధృవీకరణ పత్రం,కొత్త రేషన్ కార్డు దరఖాస్తు,రేషన్? కార్డులో సవరణలు,ఓబీసీ ధృవీకరణ పత్రం,జనన, మరణ ధృవీకరణ పత్రాలు,విద్యుత్ కనెక్షన్,ఈడబ్ల్యూఎస్ ధృవీకరణ పత్రం,నాన్? క్రిమిలేయర్ దరఖాస్తు,భూభారతి ఈకేవైసీ,ఈబీసీ సర్టిఫికేట్ లకు ఈ ధరలు వర్తిస్తాయి.

# దశాబ్ద కాలానికి పైగా ముధోల్ నియోజకవర్గానికి మహర్దశ

**- 6న సిఎం రాకతో అభివృద్ధి పై ఆశలు- ఆలయ పునర్నిర్మాణం పట్ల భక్తుల్లో ఆనందం- 180కోట్ల రూపాయల నిధులు బాసర మాస్టర్ ప్లాన్ కు- 200 కోట్ల రూపాయల నిధులు ముధోల్ ఇంటిగ్రేటెడ్ స్కూలుకు**

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్03(ప్రజా దర్బార్): దశాబ్ద కాలానికి పైగా అందరి ఆశలు బాసర ఆలయ పునర్నిర్మాణం జరగాలని, ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసరకు రావడం శంకుస్థాపన చేయడంతో ఇక అమ్మవారి క్షేత్రం లో అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం భక్తుల్లో నెలకొంది. గతంలో ఉన్న పాలకులు బాసర ను నిర్లక్ష్యం చేశారని అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడిగా ఎన్నికైన అప్పటినుంచి పట్టు వదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో పదేపదే ప్రస్తావించడం, ముఖ్యమంత్రి, మంత్రులను కలవడంతో శంకుస్థాపనకు బీజం పడింది. పుష్కరాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాల్గొనడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బాసరకు నిధులు మంజూరు అయ్యాయని సీఎం తెలియజేయడంతో అక్కడే అధికారిక సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పి, మా ముధోల్ నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇవ్వాలని, నియోజకవర్గం చాలా వెనుకబడిందని, పాఠశాల మంజూరు చేస్తే, మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎంకు విన్నవించడంతో ఆగ మేఘాల మీద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఎమ్మెల్యే పటేల్ ఒప్పించి,మెప్పించి నియోజకవర్గానికి 380 కోట్ల రూపాయలు తేవడంలో సఫలీకృతుడు అయ్యాడని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హయంలో బాసర ఆలయ పునర్ నిర్మాణం జరగడం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు వంటి పనులు పూర్తయితే చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముధోల్ లోని ఐ హాస్పిటల్ ముందు ఉన్న 15 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరగనుంది.



200 కోట్ల రూపాయల నిధులతో, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని అంగులతో స్కూల్ ఏర్పాటు కానుంది. హై టెక్నాలజీ తో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు అయితే ఆ పాఠశాలలో 3 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తారు. ఈ పాఠశాల ముధోల్ ప్రాంతానికి తలమానికం కానుంది. అదేవిధంగా బాసర ఆలయం రాజగోపురాలు, అత్యధిక హంగులతో ఆలయ నిర్మాణం జరిగితే, అమ్మవారి క్షేత్రానికి మరింత భక్తులు రానున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా..జిల్లా కలెక్టర్

అదిలాబాద్ ప్రతినిధి, ప్రజాదర్బార్ 03 : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్ ,ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు.దీనిలో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నుకోబడిన యూనియన్



అధ్యక్షుడు రాగం సుభాష్, ప్రధాన కార్యదర్శి మెడపట్ల సాయన్న, ఉపాధ్యక్షుడు పసుపుల స్వామి, కోశాధికారి అమృత్, ప్రచార కార్యదర్శి మిలింద్, గౌరవ అధ్యక్షుడు కదం నరేష్, సహాయ కార్యదర్శిగా ఆర్క సంతోష్, సభ్యులు దీపక్ అనిల్ పవర్ , ఏ మోహన్, చిట్యాల రాజేశ్వర్, పూసం రాజేశ్వర్, శంకర్, కె మహేందర్ శేఖర్, వినాయక్, బి మహేందర్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకతీయ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ



నిజామాబాద్ ఏప్రిల్ 04: ప్రజా దర్బార్ ప్రతినిధి: నగరంలోని కాకతీయ ఇంజినీరింగ్ కళాశాల (కిట్స్) విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ జరుపుకున్నారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నాలుగో సంవత్సర విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ కళాశాలల ఛైర్పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ..గ్రామీణ యువతుల ఉజ్వల భవిష్యత్తు కోసమే కాకతీయ మహిళా ఇంజినీరింగ్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థినులు కష్టపడి చదవి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆమె అన్నారు.కాకతీయ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థినులు ఏఐ టెక్నాలజీని వినియోగిస్తూ బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిత్యత్లో బాగా చదవి కళాశాలకు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సెల్వరాజ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినుల భవిష్యత్ ఉద్యోగాల కోసం వివిధ రంగాల్లో అత్యుత్తమ శిక్షణనిచ్చామన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాయారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ నాగేశ్వర్రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.

# గ్రామదేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**– సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి**

జిన్నారం, ఏప్రిల్ 3,(ప్రజాదర్బార్): గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని , గ్రామ దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవాన్ని గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, పూజలు, హోమాలు, మంగళ వాయిద్యాలతో కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ దేవతకు ప్రత్యేక అలంకరణలు చేసి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్టను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా రూ.50,000/- విరాళాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించి, వెంటనే



అందించారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సాంప్రదాయాలు, సంస్కృతులు పరిరక్షించబడతాయని పేర్కొన్నారు.గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, ఇంద్రసేనారెడ్డి, పెంటేష్, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, రాజేష్, అశోక్, రవీందర్, శ్రీనివాస్, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా నివాళులు

చేవెళ్ల, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్):తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ మున్సిపల్ కేంద్రంలో ఆయన విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. సమాజంలో అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడాలని ఆయన జీవితం ద్వారా నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తి భావం పెరుగుతుంది

**- శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహానికి రూ.50 వేల విరాళం- నీలం మధు ముదిరాజ్**

జిన్నారం, ఏప్రిల్ 3,(ప్రజాదర్బార్): గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తి భావం పెరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు.గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవరం గ్రామంలో నిర్మించిన 42 అడుగుల శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహానికి నీలం మధు ముదిరాజ్ రూ.50,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఇంత భారీగా, ఆకర్షణీయంగా శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహాన్ని నిర్మించినందుకు కమిటీ సభ్యులను, గ్రామ ప్రజలను అభినందించారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి భావం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, గ్రామాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ విగ్రహం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎల్ మహేందర్ గౌడ్, కౌన్సిలర్ జలగిరి మల్లేష్ ముదిరాజ్, ఎరుకల నవీన్ కుమార్, జిన్నారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కలల్ రాజు గౌడ్, ఠాగూర్ సీతారాం సింగ్, పెండలం మల్లేష్ ముదిరాజు, తోట్ల రామకృష్ణ ముదిరాజ్, తోట నరసింహులు ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్ విజయ్ గౌడ్, సుదర్శన్, సిహెచ్ గణేష్, చెరుకుల మల్లేష్, దాసరి సాయి, పెరుగు సీతారాం, చెరుకుల లక్ష్మణ్, మనోజ్, మహేష్, వెంకటేశం గౌడ్, ఎరుకల రవి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య



ప్రజా దర్బార్ .నేరేడుచర్ల ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శుక్రవారంనాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ వాటి నిజాం నవాబు యొక్క స్వార్థం వల్ల తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం రాకపోవడంతో ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన సాయుధ పోరాటంలో నేలకొరిగి తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘన చరిత్ర దొడ్డి కొమరయ్యది అని ఆయన గుర్తు చేశారు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో నాడు నాలుగువేల మంది యువకిశోరాల ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమై ఈనాడు మనమంతా భారతీయులశీ అని సగర్వంగా తలెత్తుకొని జీవించడానికి దొడ్డి కొమురయ్య చేసిన ప్రాణ త్యాగమే మూల ఆధారమని ఆయన అన్నారు కానీ నేడు మతోన్మాదుల పరిపాలన లో భారతదేశం సార్వభౌమాధికారం తాకట్టు పెట్టబడుతోంది అని మతోన్మాదుల నుంచి దేశానికి విముక్తి కలిగించడమే దొడ్డి కొమరయ్యకు ఇచ్చే ఘన నివాళి ఆయన అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కడమంచి సైదులు యర్రమాద శేఖర్ రమేష్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

అల్వాల్, ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ లో భూదేవి నగర్ నుండి లోతుకుంట రాజీవ్ రహదారి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1.10 కోట్లు మంజూరు అయ్యాయని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో ప్రతిపాదించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా శివానగర్లో బ్రిడ్జ్, యాదమ్మ నగర్లో కమిటీ హాల్ పనులను నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు లక్ష్మీ కాంత్ రెడ పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Saturday, April, 4 , 2026

## పార్టీని బలోపేతం చేయడమే

# లక్ష్యంగా ఇంటింటికీ సిపిఐ

– నాచారం, ఏప్రిల్ 3(ప్రజాదర్బార్) ప్రజలకు మరింత చేరువవ్వడం, కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 'ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో హెచ్ బీ కాలనీ డివిజన్ లోని ఇంద్ర నగర్, కైలాసగిరి, రాజీవ్ నగర్, నవోద్దయ నగర్, బక్షిగూడ ప్రాంతాల్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ.. నిరంతరం పేద ప్రజల హక్కుల పరిరక్షణ, సమాజంలో దోపిడీ, పీడనలేని వ్యవస్థ అయిన సోషలిజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలను నిర్మిస్తోందన్నారు. అనుబంధ సంఘాల ద్వారా వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను నడుపుతుందని తెలిపారు. నేడు సమాజంలో పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాల్లో పాల్గొనాలనే ఆకాంక్ష అనేక ప్రజల్లో ఉన్నప్పటికీ తమ వృత్తిరీత్యా వ్యక్తిగత పనులు, అవసరాల రిత్యా సమయాన్ని కేటాయించలేకపోవచ్చు కానీ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న మహత్తరమైన రాజకీయ పోరాటంలో ఆర్థికంగా సహకరించి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలు




సహకరించాలని బోస్ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 1 నుండి 10వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వస్తున్న సిపిఐ కార్యకర్తలు, నాయకులకు అన్ని రకాలుగా చేయూతను అందించి పటిష్టమైన పార్టీ నిర్మా ణంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్,ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నర్సింహా రావు, సీపీఐ హెచ్ బీ కాలనీ డివిజన్ నాయకులు స్వామిదాస్, జాన్, ఎస్. నాగేష్, శ్రీను, శ్రీనివాస్, ఎల్లయ్య, జమిలయ్య, వెంకటమ్మ, లక్ష్మీలతో పాటు 30మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు....



జహీరాబాద్ ఏప్రిల్ 03(ప్రజాదర్బార్)జహీరాబాద్ మండలంలోని మధులై తాండా గ్రామ పంచాయితీకి చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో వారికి శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం తాండలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగ మార్చి తాగు సాగు నీరు అందించారన్నారు. వ్యవసాయాన్ని సస్య శ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ దే అన్నారు. అమలు కానీ హామీలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తాండలను అభివృద్ధిలో నిర్లక్ష్యం వహిస్తురన్నారు. బి ఆర్ఎస్ పార్టీలో చేరిన డిప్యూటీ సర్పంచ్ ప్రేమ్ రాథోడ్, నాయకులు జై సింగ్, రవి, ఏక్ నాథ్, సంతోష్, కృష్ణ, జైపాల్, ధనరాజ్, నాగేందర్, రాజు, పృథ్వీ, వెంకట్ , మనోజ్ వారి బృందం (40 మంది) కాంగ్రెస్ పార్టీ లో నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ నాయకులు చిన్న రెడ్డి, జగదీశ్ పర్వేజ్ పటేల్, రాజు, గులాబ్ సింగ్ , సీనియర్ గ్రామ పార్టీ నాయకులు పుండ్లీక్, పవార్, దేవిదాస్, పవన్ రాథోడ్, మేఘునాథ్, తదితరులు పాల్గొన్నారు...

## ఎండిపోయిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 03: సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా ఎండిపోయిన వరి పంటలను గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముందు రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో నిమిషం పాటు కూడా కరెంటు పోలేదని, ఎరువులు విత్తనాలు ఇంటి వద్దకే వచ్చేవని, నాట్లు వేసే సమయంలోనే రైతుబంధు వేశారని కాంగ్రెస్ ప్రభుత్వంలో, కరెంటు సక్రమంగా రాక పంటలు ఎండిపోతున్న , రైతాంగానికి 12 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని, ఇచ్చిన కరెంట్ ఎప్పుడు వస్తది ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితిలో కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక, ఎరువులు విత్తనాలు రాక, రైతుబంధు విడుదల చేయక రేవంత్ రెడ్డి రైతులపై అక్కసు వెలగకుతున్నారని, రైతులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్మాణం చేసి ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని పాడి పంటలతో సస్యశ్యామలం చేసి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తే నేడు రేవంత్ రెడ్డి రైతులను దివాలా తీయిస్తున్నారని మండిపడ్డారు. రైతుల పంటలకు కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన నిరంతరం కరెంటు ఇస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలుతో 12 గంటల అరకొర కరెంటు ఇచ్చి రైతుల పంటలు ఎండ కొడుతున్నారని, రైతులను అప్పులపాలు చేస్తున్నారని, రైతుల ఆత్మహత్యలు రేవంత్ రెడ్డి పాలనలో పెరిగాయని, రైతుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్లు వృధా అని చెప్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుష్ప్రచారాన్ని మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వారికి 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంటును అందించాలన్నారు. మాజీ జడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్, మాజీ ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య, మండల ఫోరం అధ్యక్షుడు కాసపురం సంజీవరెడ్డి, దుద్దెడ గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్, సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### జీవనజ్యోతిర్లింగాలయంలో

# మండల వార్షికోత్సవ పూజ

జిన్నారం, ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్): జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగాలయంలో మండల వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, రుద్రహోమం, లక్ష బిల్వార్చన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారు లక్ష బిల్వాష్టక కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆలయాలు కేవలం ఆరాధన స్థలాలు మాత్రమే కాకుండా, మనుషులలో భక్తి, నీతి, సన్మార్గం పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. జిన్నారం గ్రామంలో నిర్మించిన శ్రీ జీవన జ్యోతిర్లింగ మరకత లింగేశ్వర స్వామి ఆలయం విశిష్టత కలిగిన ఆలయంగా అభివర్ణించారు. ఈ ఆలయంలో స్వామివారి దర్శనం పొందిన వారికి కష్టాలు తొలగి అష్టైశ్వర్యాలు కలుగుతాయని మహాస్వామి తెలిపారు. కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో కొనసాగగా, శివస్వాములు, గ్రామస్తులు, మహిళలు, యువకులు



మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలను విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం ప్రసాద విక్రయ కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రసాదం స్వీకరించారు.

## దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులు..

చేవెళ్ల,ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్):తెలంగాణ వీరయోధుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడిగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రైతుల హక్కుల కోసం పోరాడుతూ ఆయన తన ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని, అన్యాయం ఎదురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఎదిరించాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. యువత విద్యతో పాటు విలువలను అలవరచుకుని సమాజానికి ఉపయోగపడేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య త్యాగం వృథా కాకూడదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని ఎమ్మెల్యే స్పష్టం



చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణి, కృష్ణా నాయక్, తాళ్లపల్లి నర్సింలు, పెద్దోళ్ల దయాకర్, కరికే మీనాక్షి, దూత మల్లేష్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు కరికే వెంకటేష్, సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్):; జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాధం భవన్ లో గునిగంటి రాజన్న అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కమిటీ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్సన్ రావు పాల్గొని మాట్లాడుతు, ఏప్రిల్ 23, 24,25 మూడు రోజులు భద్రాద్రి కొత్తగూడెం లో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలన్నారు. అన్ని మండల కేంద్రల్లో ప్రభుత్వం మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, మద్దతు ధర ,2400తో పాటు బోనస్ 330కలిపి క్వింటాకు 2730 రూపాయలు చెల్లించాలని, ఏకారకు 26 క్వింటాలు 50 కేజీ నిబంధన ఎత్తి వేసి ఎకరాకు 35 క్వింటాలు కొనుగోలు చేయాలన్నారు, క్యాన్సర్ చికిత్స లో వాడే మెడిసిన్ తయారీకి మహబూబాబాద్ జిల్లాలో పండించిన మిర్చి పంట ప్రాసెస్ చేసే పరిశ్రమ,, మొక్కజొన్న, పామాయిల్ ప్రాసెస్ పరిశ్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సవరణ,విత్తనాచట్టాలు రద్దు చేయాలనీ, ఎరువుల సబ్సిడీ కి బడ్జెట్ లో నిధులు తగ్గించడన్ని, రైతంగా సమస్యల పరిష్కరానికిమార్చి 13న



హైదరాబాద్ ఇందిర పార్క్ లో ఆందోళన పోరాటలు చేపడుతున్న మన్నారు. జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న మాట్లాడుతు రైతు సంఘం మండల మహాసభలు నిర్వహించి, జిల్లా మహా సభలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, మార్తినేని పాపారావు, బొబ్బా వెంకట్ రెడ్డి, బొబ్బాల యాకుబ్ రెడ్డి, నంబూరి మధు, పల్లా ప్రభాకర్ రెడ్డి,పొన్నం శ్రీను, మక్కెన తిరుపతి రావు, నీరుటి జలందర్, చంద వెంకన్న, దేవత్ హేమానాయక్, పెరుమాండ్ల పుల్లయ్య, ఇస్లావత్ జోగ్య నాయక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమురయ్య కురుమ ఆశయాలు కొనసాగించాలి:ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 3. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ కోసం.. దొరల, నిరంకుశులపై తిరగబడ్డ బహుజన యోధుడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు శ్రీ దొడ్డి కొమురయ్య కురుమ 99వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఇందిరా ఒ కురుమ సంఘం నాయకులతో తో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు ఉమ్మడి వరంగల్ జిల్లా, పాలకుర్తి మండలం,కడవేండి గ్రామ యూవకుడు స్వర్గీయ దొడ్డి కొమురయ్య కురుమ గారిని స్ఫూర్తిగా తీసుకోని సమానత్వం, న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్ అంబాల శ్రీనివాస్, కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్, బీసీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ అమృత అశోక్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోరే కుమారస్వామి కురుమ, కౌన్సిలర్ అప్పని కిషన్, కేవైసియస్ జిల్లా మాజీ అధ్యక్షులు నీల రమేష్, పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు కంకల మధు, కోశాధికారి కంచు రాజేందర్, సహాయ కార్యదర్శి కంబాల రాజయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు, కేవైసియస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరిగే అనిల్, జిల్లా ప్రచార కార్యదర్శి కడారి నవీన్, యాదవ సంఘం జిల్లా నాయకులు పెంట సదానందం, సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

### తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..!

హుస్నాబాద్ ఏప్రిల్ 3 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మండలం తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మరియు పాఠశాల వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థానాలు సాధించగలరని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆటలు, పాటలతో కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కేక్ కట్ చేసి తినిపించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్ఎం గాంధీ, ఉపాధ్యాయులు గాజుల భాగ్యలక్ష్మి, పోషవేణి రాధిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుంకుమ పూజలు -అమ్మ వారికి ముడుపు సమర్పణ



జగిత్యాల, ఏప్రిల్03, (ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2026 ఏప్రిల్ 03 శుక్ల పక్షం శుక్రవారం పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని కుంకుమ పూజలలో మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు

## గోనుపాడు గ్రామపంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు



గద్వాల ఏప్రిల్ 3 ప్రజాదర్బార్: గద్వాల మండలం గోనుపాడు గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జి. రాములమ్మ ప్రారంభించారు. గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎండలు అధికంగా ఉండటంతో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కలిసి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా, ఈరోజు వడ్డే పరుష రాముడు మజ్జిగను స్పాన్సర్ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఎవరైనా చలివేంద్రం కోసం మజ్జిగ లేదా రాగి జావ వంటి పానీయాలను స్పాన్సర్ చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి. రాములమ్మ, ఉపసర్పంచ్ సత్యమ్మ , పంచాయతీ కార్యదర్శి సలేహ, మాజీ ఎం.పి.టి.సి శ్రీనివాస్ గౌడ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజా దర్బార్ చింతకాని ఏప్రిల్ 03....(ప్రతినిధి) చింతకాని మండలం కేంద్రంలో ఆర్సిఎం చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా గుడి ఫ్రైడే వేడుకలు నిర్వహించడం జరిగింది,గ్రామ పుర విధుల్లో సిలువ ప్రదర్శన చేస్తూ భక్తి శ్రద్దలతో ఊరేగింపుగా భారీ ప్రదర్శన చేసి పెద్ద ఎత్తున్న ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చర్చి ఫాదర్ శౌరి మరియు సంఘస్తులు పాల్గొనడం జరిగింది

## అభిమానుల కోసం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్

నిజామాబాద్ ఏప్రిల్ 03: ప్రతినిధి ఏప్రిల్ 3: ఐపీఎల్ క్రికెట్ అంటే ఇష్టపడని అభిమానులు ఉండరు. పట్టణాలలోని స్టేడియంలోకి వెళ్లి చూసి ఆనందించే అవకాశం తక్కువ మందికే ఉంటుంది. కానీ దేశవ్యాప్తంగా స్టేడియంలోకి వెళ్లి చూడాలని నిరాశ చెందే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా 50 నగరాలలో ఈ ఐపిఎల్ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ వికాస్ పండిట్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ గురించి వివరించారు. జిల్లా కేంద్రంలో ఈ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేయడం ఇది నాలుగవసారి అని ఆయన తెలిపారు. ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రత్యక్ష అనుభూతిని పొందవచ్చు అని తెలిపారు. ఈ ఫ్యాన్ పార్కులో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కేవలం 100 రూపాయలకు తక్కువ ఛార్జీలు విధించబడతాయని తెలిపారు. ఇట్టి ఫ్యాన్ పార్క్ లో శని ఆదివారాలలో జరిగే ఐపీఎల్ మ్యాచ్లు బిగ్ స్క్రీన్ పైన లైవ్ మ్యాచ్ లు చూపించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, మేనేజర్ దీపక్, అంజద్ షేక్, దీపక్ దాస్, తదితరులు పాల్గొన్నారు.




# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళ్ళు

## జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఏప్రిల్03(ప్రజాదర్బార్) తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు.దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు.రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య గారి ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని,



రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు.ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి షాపింగ్ కాంప్లెక్సో అక్రమ మద్యం ‘ జేబులకు’.. తూట్లు పొడుస్తున్న బెల్ట్ షాపులు!

కొత్తగూడెం ఏప్రిల్ 03 ప్రజా దర్బార్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన భవనాలు ఇప్పుడు అక్రమ దందాలకు అడ్డాగా మారాయి. నిత్యవసర వస్తువుల కోసం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ప్రస్తుతం లిలి‘మద్యం మత్తు’లిలిలో జోగుతోంది. నిబంధనలు తుంగలో తొక్కి, పంచాయతీ తీర్మానాలను బేఖాతరు చేస్తూ సాగుతున్న ఈ అక్రమ మద్యం వ్యాపారం కార్మిక కుటుంబాల పాలిట శాపంగా మారింది. గతంలో సింగరేణి యాజమాన్యం స్థానిక కార్మికుల సౌకర్యార్థం, నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించింది. సూపర్ బజార్, కిరాణా, హోటల్స్, సైకిల్ షాపుల కోసం టెండర్ల ద్వారా గదులను కేటాయించారు. అయితే, కాలక్రమేణా భూగర్భ గనులు మూతపడటంతో కార్మికుల సంఖ్య తగ్గింది. ఇదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు, పద్ధతి మార్చి నిత్యవసరాల స్థానంలో లిలి‘నిషా’లిలిను నింపారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి 24 గంటల పాటు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. చిత్తవుతున్న యవ్వనం.. ఛిద్రమవుతున్న కుటుంబాలు ఈ బెల్ట్ షాపుల ప్రభావం సామాన్య కూలీలు, యువతపై తీవ్రంగా పడుతోంది. రోజంతా కష్టపడి సంపాదించిన సొమ్మును ఇంటికి తీసుకెళ్లకుండానే ఈ అక్రమ దుకాణాలకు ధారపోస్తున్నారు. దీంతో భార్యాపిల్లలు ఆకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. చిరుప్రాయంలోనే యువకులు మద్యానికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతం



అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది. గతంలో రుద్రంపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ‘గ్రామంలో మద్యం దుకాణాలు ఉండకూడదు’ అని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అక్రమ విక్రయాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు కూడా చేశారు. కానీ, అక్రమార్కుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఎక్సైజ్ శాఖ వారు కళ్లుండి చూడనట్లు వ్యవహరించడంపై స్థానికులు మండిపడుతున్నారు సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి, రుద్రంపూర్ కాంప్లెక్స్‌లోని అక్రమ మద్యం దుకాణాలను వెంటనే మూసివేయించి, కార్మిక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని బాధితులు కోరుతున్నారు. సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తౌర్య వివరణ్ కోరగా ఇంతవరకు అక్రమ మద్యం నడిపిస్తున్నట్లు మా దృష్టికి రాలేదని సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్ లో అటువంటిది ఎవరైనా నడిపించినట్లయితే వెంటనే సెక్యూరిటీ సిబ్బందిని పంపి పరిస్థితులు తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ముత్తారంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

## దుద్దిళ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

ముత్తారం,ఏప్రిల్03(ప్రజాదర్బార్) ముత్తారం మండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు.తెలంగాణ ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,డీసీపీ రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయ మని తెలిపారు.ఇలాంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.కంటి సమస్యలతో వచ్చిన వారికి తగిన సూచనలు అందించారు.ఈ శిబిరంలో 50 సంవత్సరాలు పైబడిన వారికి ముఖ్య ప్రాధాన్యత కల్పించగా,మధ్యాహ్నం 12 గంటలకు వచ్చిన వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్ల బాలాజీ, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేదప్రజలకు



నాణ్యమైన వైద్య సేవలు అందించడమే శ్రీధర్ బాబు,శీను బాబు యొక్క లక్ష్యమని తెలిపారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలను వినియోగించు కున్నారు తెలిపారు.ఈ కార్యక్రమం శనివారం సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది అన్నారు.మరింత మంది మండలం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట్ల తిరుపతి యాదవ్,ముత్తారం మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకు లు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారేపల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు






కారేపల్లి, ప్రజాదర్బార్ ఏప్రిల్ 3 సింగరేణి మండల కేంద్రంలో ని పెంట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రోమన్ క్యాథలిక్ దేవాలయం లో శుక్రవారం ఫాదర్ రెవరెండ్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాష్ ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహౌదరి, సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు. గుడ్ ఫ్రైడే సంధర్బంగా కారేపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు అందరూ కారేపల్లి ఆర్సీఎం చర్చి నుండి మొదలుకొని నిర్మల స్కూల్, అంబేద్కర్ సెంటర్, సినిమాల సెంటర్, బస్టాండ్ సెంటర్ నుండీ దేవాలయం వరకు శిలువమార్గం చేస్తూ పాదయాత్రగా వెళ్లారు. అనంతరం వారితో కలిసి రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహౌదరి, సహౌదరులకు దైవ సందేశాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో నిర్మలా స్కూల్ సిస్టర్స్, జ్యోతి సిస్టర్,పినీల సిస్టర్, ఉపదేషులు ప్రసాద్,వీరభద్రం,బాలస్వామి, సునీత, సుజాత,అనిత, సంగస్తులు రత్తయ్య, బస్వకుమార్,నాగభూషణం, బయ్య నాగేశ్వర్ రావు , సిలుముల, ప్రశాంత్ శ్రీను ,కుమార్,జయమ్మ,పద్మ, , తదితరులు పాల్గొన్నారు...

## కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రసాదం కౌంటర్ వద్ద భక్తుల ఆందోళన



జగిత్యాల, ఏప్రిల్03,(ప్రజాదర్బార్)గంటల తరబడి క్యూ లైన్లో భక్తులు వేచి ఉన్నా అందుబాటులో లేని లడ్డూ ప్రసాదంఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు ప్రసాదాలు అడిగితే దురుసుగా ప్రవర్తించిన ఆలయ సిబ్బందినేరుగా ప్రసాదం తయారీ కేంద్రం దగ్గరకు వచ్చి ఓ భక్తుడు ఆందోళన ప్రసాదం గంటల తరబడి క్యూ లైన్లో నిలుచున్న కానీ దొరకని ప్రసాదం కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన ఆలయ అధికారులు అని భక్తులు తెలిపారు

## ఖేల్ సంసద్ ముగింపు పోటీలకు గవర్నర్ కు ఆహ్వానం



కల్వకుర్తి ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్ )పాలమూరు జిల్లాలో జరుగుతున్న ప్రధానమంత్రి ఖేల్ సంసద్ ముగింపు ఆటల పోటీలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను పాలమూరు పార్లమెంటు సభ్యురాలుడీ.కే. అరుణ ఆహ్వానించారు. శుక్రవారం బిజెపి నాయకులతో కలిసి లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డీ.కే.అరుణ కలిశారు.మహబూబ్ నగర్ ఖేల్ సంసద్ మహోత్సవ్ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నుఎంపీ డీకే అరుణ కోరారు.ఏప్రిల్ 9వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే క్రీడా మహోత్సవం గురించి గవర్నర్ కు డీకే అరుణ వివరించారు. 24వ తేదీన మహబూబ్ నగర్ వేదికగా జరిగే ముగింపు వేడుకకు తాను తప్పకుండా వస్తానని గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు డీకే అరుణ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మహబూబ్ నగర్ కార్పొరేటర్ కిరణ్ కుమార్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివాజీ వర్ధంతి వేడుకలు



కల్వకుర్తి ఏప్రిల్ 3( ప్రజాదర్బార్) ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామంలో శివాజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 346 వ వర్ధంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధక్ష్యులు శ్రీను, ఉపాధ్యక్షులు మహేష్, సభ్యులు దివాకర్ గౌడ్, శివ, రాజేందర్, లక్ష్మణ్, కిశోర్, భాస్కర్, నరేష్, శంకర్,నిక్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీలక్ష్మీగణపతి స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

అల్వాల్, ఏప్రిల్ 5 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరి కానాజీగూడ డైరీ ఫామ్ రోడ్డులోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో ఆదివారం సంకష్టహర చతుర్థి పూజలు, ఆలయ 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ నిర్వాహకులు, వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు స్వామివారికి 32 ఔషధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించనున్నామన్నారు. ఉదయం 8.30 గంట లకు బ్రహ్మోత్సవ ప్రారంభ కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 10.30 గంటలకు మోదకాలు, తామర, మల్లెపూలతో అష్టవిధ ద్రవ్యాలతో లక్ష్మీ గణపతి మూలమంత్ర హవనం, దుర్గా, శ్రీ సూక్త పూర్వక మహాలక్ష్మీ హోమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజలు నిర్వహించుకోవడం ద్వారా ఆయురారోగ్యం, ఐశ్వర్యం, విద్య, ఉద్యోగ, వ్యాపారాభివృద్ధి కలుగుతాయని వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పూజా కార్యక్రమాలు, నిత్య అన్నదానంలో పాల్గొనదలచిన వారు 99490 60885, 95503 17277 నంబర్లను సంప్రదించాలని సూచించారు.





# మైనార్టీల సంక్షేమం గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
## బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సోషల్ జస్టిస్ డాక్టర్ సుల్తాన్..



మునిపల్లి, ఏప్రిల్ 03 ( ప్రజాదర్బార్ )రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం పూర్తిగా గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సోషల్ జస్టిస్ డాక్టర్ సుల్తాన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మునిపల్లి మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు.వాటిలో ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకపోవడం దారుణమన్నారు. రూ.4వేల కోట్ల సబ్‌ప్లాన్, నిరుద్యోగ మైనార్టీ యువత, మహిళలకు రూ.వెయ్యి కోట్లు, అబ్దుల్ కలాం విద్యా పథకం ద్వారా స్కాలర్‌షిప్‌లు, వక్ఫ్ భూముల రక్షణ, ఖబ్రస్తాన్ల అభివృద్ధి వంటి కీలక హామీల అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మైనార్టీ నిరుపేద ప్రజల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రస్తుత రెండు సంవత్సరాల పాలనలోనే అనేక సామాజిక ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయని, వాటిపై సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..




కారేపల్లి, ప్రజాదర్బార్ ఏప్రిల్ 3 కారేపల్లి లో మార్క్ పెడు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతాంగం మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రం లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మండలానికి ఒకటి ప్రారంభిస్తామని ప్రకటించింది. కానీ ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని, రైతాంగం మొక్కజొన్నలను తమ కళ్ళల్లో ఉంచుకొని అకాల వర్షాలకు నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. బహిరంగ మార్కెట్లో మొక్కజొన్నల ధర 16- 1700 పలుకుతున్నది. రైతులకు పెట్టుబడి రాలేని పరిస్థితి ఉందని, ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పత్తి దెబ్బ తిన్నది నల్లితెగులు వలన మిర్చి పంటలు దిగుబడి రాలేదు. రైతాంగం మొక్కజొన్న మీదనే ఆధారపడి బహిరంగ మార్కెట్లో మొక్కజొన్న ధరలు పడిపోవటం వల్ల రైతాంగం త్రేవరంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న పంటకు కూడా ధర లేకుంటే రైతన్న అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి అందుకే ప్రభుత్వం తక్షణం స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 కు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అంటున్నారు మొక్కజొన్నలు ఎకరానికి 41 వస్తున్నాయి ఎకరానికి 40 కింటాల మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్యరైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పాశం అప్పారావు, కే లోతు లక్ష్మణ్, గుగులోతు తేజ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సరస్వతి శిశు మందిర్
# ఘనంగా ఆచార్యదేవోభవ





ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్03 (ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం (2025-26) 10.వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9.వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజా నాయకుడు లక్ష్మీపురం నారాయణ రెడ్డి ,డా. రావుల శ్రీకాంత్ , ప్రధాన వక్త గా శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ , ప్రముఖ న్యాయవాదులు రవీంద్రనాథ్ పాండే , తాడేవార్ సాయినాథ్ ,సాలాపూర్ సర్పంచ్ గాదేకర్ ఆనంద్ , పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్ , ఉపాధ్యక్షులు రోళ్ళ రమేష్ , సహా కార్యదర్శి దర్బార్ నవీన్ , సభ్యులు కొండా వార్ సంతోష్ , కంది దత్తాత్రి , జిందంవార్ వెంకటేష్ , ప్రధానాచార్యులు సారథి రాజు , అకాడమిక్ ఇంచార్జ్ స్వప్న శర్మ , పోషకులు , ఆచార్యులు, 8,9,10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి అభిప్రాయాలు వెళ్ళడించగా... ఆచార్యులు మార్గదర్శనం చేశారు. పెద్దలు విద్యార్థుల భవిష్యత్తుకు మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మధ్యనే ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందిన డా. రావుల శ్రీకాంత్ (బాసర ఐఐటీ లో రసాయన శాస్త్రఆచార్యులు) ని పాఠశాల యాజమాన్యం సన్మానించింది. 9.వ తరగతి విద్యార్థులు 10.వ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. అనంతరం అందరికీ విందును ఏర్పాటు చేశారు.

# దొడ్డి కొమురయ్య
# పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

### - బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి.

పెద్దపల్లి,ఏప్రిల్ 03(ప్రజాదర్బార్):దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి తెలిపారు.శుక్రవారం బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం
మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.




## చేవెళ్లలో పూర్ణాహుతితో
# ముగిసిన హనుమాన్ దీక్ష



చేవెళ్ల, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్): హనుమాన్ జయంతి సందర్భంగా చేపట్టిన హనుమత్ దీక్షలు చేవెళ్లలో గురువారం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. స్థానిక సాయిబాబా మందిర ప్రాంగణంలో నిర్వహించిన దీక్ష విరమణ కార్యక్రమాలు భక్తి వాతావరణంలో సాగాయి.దీక్షను నియమ నిష్టలతో పూర్తి చేయడం ఆనందంగా ఉందని మాలధారులు తెలిపారు. సంప్రదాయ ప్రకారం విరమణ క్రతువులు నిర్వహించగా, ప్రధాన అర్చకుడు అమిత్ శెట్టి ఆధ్వర్యంలో హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. వేద మంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సమస్త మానవాళికి శాంతి, సుఖసంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో అష్టసౌభాగ్యాలు చేకూరాలని శ్రీరామచంద్రుడు, వీర హనుమాన్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం మాల విసర్జనకు భక్తులు సిద్ధమయ్యారు.తదుపరి కర్ణాటకలోని కిష్కింద అంజని పర్వతం, అలాగే కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకోవాలని భక్తులు సంకల్పించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఘనపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాలధారులు సురేందర్, శ్రీపాల్, చంద్రశేఖర్, మహేందర్, గొంగుపల్లి శేఖర్, సాయిబాబా ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు సున్నపు వసంతం, సీనియర్ పాత్రికేయులు కడమంచి ఆనంద్, బేగరి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు వడ్డే యాదయ్య, గుడిసె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు
# ప్రతిఒక్కరు కృషి చేయాలి : సోము రమేష్ కురుమ



యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 03 : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోము రమేష్ కురుమ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోము రమేష్ కురుమ మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, 1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీబీనగర్ లోని శ్రీ బీరప్ప దేవాలయ నూతన కమిటీ అధ్యక్షుడు బండారి బాలయ్యను సంఘ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి పింగల్ రెడ్డి, యర్కల సుధాకర్ గౌడ్, బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహరెడ్డి, మంచాల రవికుమార్, విగ్రహ కమిటీ సభ్యులు జాన సత్యనారాయణ, సోమ ముత్యాలు, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి బాలయ్య, సభ్యులు మంగ లింగేష్, బండ శంకర్, సోమ సురేష్, దావడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బావాజీ బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి హరీష్ రావు



కొత్తపల్లి, మండల్ ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్) కొత్తపల్లి: మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం వెలసిన బావాజీ కాళికా మాత ఆలయాలను మాజీమంత్రి హరీష్ రావు మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీమంత్రి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ ఎమ్మెల్సీ ఆలయాలను దర్శించుకొని ముక్కులు తీర్చుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు అనంతరం మాజీమంత్రి హరీష్ రావు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గంలో ఏ ఒక్క రైతు కన్నా రుణమాఫీ వచ్చిందా కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబా కు తులం బంగారం వచ్చిందా రైతులకు రుణమాఫీ వచ్చిందా మాటల సీఎం కానీ పనిచేసే సీఎం కాదని మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అని అన్నారు కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాజీ గ్రంథాలయం చైర్మన్ శాసన రామకృష్ణ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బర్ల జగదీశ్వర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మద్దూర్ మండల అధ్యక్షులు, వంచర్ల గోపాల్, కౌన్సిలర్ లో మున్కంపల్లి నరసింహ, ఎండి మౌలానా, నాయకులు శివకుమార్, బసిరెడ్డి, బాల్ రెడ్డి అంజయ్య, నెల్లి రాములు, గోవర్ధన్, కే సాయిలు. నడ్డిరాజు, తదితరులు పాల్గొన్నారు,

# దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటయోధుడు .
## -- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్.




కొమురవెల్లి ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్) :భూస్వాముల, దొరల అరాచకాల నుంచి విముక్తి కోసం విరచిత పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. కొమురయ్య 99వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాల కోసం యువత కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన పోరాట స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరుట్ల రవీందర్,గాంధారి శ్రావణ చారి, తాడూరి భరత్ కుమార్, పాకనాటి బాలు, తాడూరి రాజు, జాను, అమ్మగారి బాల్ రెడ్డి, తాడూరి సహదేవ్, తాడూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు నిస్వార్థ సిలువ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

### విచారణ గురువు ఫాదర్ సాగర్



క్రీస్తు సిలువపై తన మరణం ద్వారా,సమస్త మానవాళి కోసం చేసిన నిస్వార్థ త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా గుడ్ ఫ్రైడే నిలుస్తుందని విచారణ గురువు ఫాదర్ సాగర్ అన్నారు.శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు మరణ వృత్తాంతాన్ని చాటే 14 స్థలాల వద్ద ప్రార్థనలతో పవిత్ర సిలువ మార్గాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ మాట్లాడుతూ లోతైన పాప కూపంలో పడిన సమస్త మానవాళిని క్రీస్తు తన బిడ్డలుగా భావించి,వారి పాపాల పరిహారార్థం సిలువపై తన రక్తాన్ని చిందించాడని పేర్కొన్నారు.ప్రేమ, కరుణ,త్యాగం ,క్షమాగుణం లాంటి మహత్యాలను ప్రపంచానికి చాటిన యుగకర్త క్రీస్తు అని తెలిపారు.ఆయనను శిలువ వేసిన వారిది హద్దులు లేని క్రూరత్వమయితే,క్రీస్తు వారిపై చూపింది ఎల్లలు దాటిన క్షమాగుణమని స్పష్టం చేశారు.క్రీస్తు త్యాగాన్ని ధ్యానిస్తూ,మన హృదయాలను శుద్ధి చేసుకుని,ఆయన చూపిన ప్రేమ,శాంతిని మన జీవితాల్లోకి ఆహ్వానించాలని పేర్కొన్నారు.కావున క్యాథలిక్ విశ్వాసులు క్రీస్తు చూపిన సన్మార్గంలో నడుస్తూ,తమ పాపములకు పశ్చాత్తాపమును కలిగి ఉండాలని అన్నారు.అనంతరం విశ్వాసులందరూ సిలువను ముద్దాడారు.క్రీస్తు మరణానికి చిహ్నంగా ఆయన ప్రతిమను ప్రత్యేక వస్త్రంతో కప్పి ఉంచారు.ఈ ప్రార్థనలో సిస్టర్స్ సుందరమ్మ,పుష్ప, దివ్య,జ్ఞాన సుందరి, అత్యధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు

# నాడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన..

## - మూడేళ్లు కావస్తున్న నేలమీదకు రాని బీటీ రోడ్డు పనులు..
## - మండలంలో బీటీ రోడ్డు కోసం తండాల,గూడాల ప్రజల ఎదురుచూపులు..
## - ప్రజల్లో ఆవేదనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి రాకతో కొత్త ఆశలు..

**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 03:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మినాయక్ తండా మరియు రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సోనేరావు గూడకు మంజూరైన బీటీ రోడ్డు పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోవడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అయితే త్వరలో పనులు ప్రారంభమవుతాయన్న ఆశాభావంతో స్థానికులు ఎదురుచూస్తున్నారు.తెలిసిన వివరాల ప్రకారం, 2023 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ శ్రీరామ్ హయాంలో లక్ష్మినాయక్ తండాకు బీటీ రోడ్డు మంజూరు చేయబడింది. అలాగే రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సోనేరావు గూడకు మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ విన్నపంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న ఎంపీ నగేష్ ద్వారా మరో బీటీ రోడ్డు మంజూరు చేయబడింది. తదుపరి ప్రభుత్వం మారిన అనంతరం, 2024 ఆగస్టు 7న పిప్రి గ్రామంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. శంకుస్థాపన సమయంలో గ్రామ ప్రజల్లో అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆశలు చిగురించాయి. అయితే కార్యక్రమం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికుల్లో నిరాశ నెలకొంది.ఈ నేపథ్యంలో 2026 ఏప్రిల్ 6న సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసే అభివృద్ధి పనులకు నిజంగా ప్రారంభమవుతాయా? లేక మళ్లీ శంకుస్థాపన రాయిపైనే పరిమితం అవుతాయా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనులను వేగంగా చేపడతారా? లేక గతంలోలాగే ప్రారంభోత్సవాలకే పరిమితం చేస్తారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**మేము ఎవరిని విమర్శించడం లేదు తండాలకు బీటీ రోడ్డు వస్తే సంతోషం...**

**మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ ....**

"మేము ఎవరినీ విమర్శించడం లేదు. మా ఆదివాసి గూడాలు,



తండాలకు బీటీ రోడ్డు వస్తే అది మాకు ఎంతో పెద్ద అభివృద్ధి. డిప్యూటీ సీఎం స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసినప్పుడు ప్రజల్లో ఎంతో ఆనందం, ఆశలు కలిగాయి. ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజల్లో కొంత నిరాశ ఉన్నప్పటికీ, ప్రభుత్వం మరియు అధికారులు త్వరలో స్పందించి పనులు ప్రారంభిస్తారని మేము ఆశిస్తున్నాము,"అని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వం తమ సమస్యను సానుకూలంగా పరిగణించి, శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నారు. ఈ రోడ్డు పూర్తయితే ఆదివాసి తండాలకు రవాణా సౌకర్యం మెరుగై, గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఎస్సై అశోక్







**లోకేశ్వరం ఏప్రిల్ 03 (ప్రజా దర్బార్)**గ్రామాల్లో యువత మత్తుకు బానిసై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ అన్నారు. నిర్మల్ పోలీస్– మీ పోలీస్ కార్యక్రమంలో శుక్రవారం మండల పరిధిలోని రాజురా,హవర్గ తదితర గ్రామాల ప్రజలకు 'గాంజా గస్తి'పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎవరైనా గంజాయికి లేదా మాధకద్రవ్యాల కు అలవాటు పడినట్లయితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో యువత పై దృష్టి పెట్టాలని ప్రజాప్రతినిధులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యక్రమాల ప్రజలు, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐలపై చర్యల ప్రచారం.. అసలు కథ ఏమిటి?

**మునుగోడు ఏప్రిల్ 03 ప్రజాదర్బార్** నియోజకవర్గంలోని ఓ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో పోలీసు అధికారుల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఆ సర్కిల్‌లో పనిచేస్తున్న ఇద్దరు ఎస్ఐలను వీఆర్‌కు పంపించడం లేదా బదిలీ చేయించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం పోలీస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ పరిణామాలు శాఖలోపలే కాకుండా స్థానికంగా కూడా చర్చకు దారితీశాయి.సాధారణంగా ఒక సర్కిల్ సిఐ మరియు ఎస్ఐలు సమన్వయంతో పని చేయాల్సి ఉండగా, ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్టేషన్ స్థాయిలో పనిచేస్తున్న కింది సిబ్బంది కూడా ఎస్ఐ ఆదేశాలు పాటించాలా, సిఐ ఆదేశాలు పాటించాలా అనే అయోమయంలో ఉన్నారని సమాచారం. ఇది రెండు మండలాల పోలీస్ స్టేషనలలో పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. గతంలో ఆ సిఐను ఉన్నతాధికారులు బదిలీ చేసినప్పటికీ, రాజకీయ అండదండలతో మళ్లీ అదే సర్కిల్‌లో కొనసాగుతున్నారనే చర్చ కూడా జరుగుతోంది. ఈ విషయం అధికారికంగా ధృవీకరించబడకపోయినా, ఇలాంటి ప్రచారం పోలీస్ శాఖ ప్రతిష్టకు మచ్చతెచ్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో ఆ సిఐ ఈ ఇద్దరు ఎస్ఐలను ఎందుకు టార్గెట్ చేస్తున్నారనే విషయం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఆ ఎస్ఐలు నిజంగా చట్టాన్ని అతిక్రమించి ఉంటే, సాధారణంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.కానీ ఆ మార్గం కాకుండా వారిని వీఆర్‌కు అటాచ్ చేయించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. శాఖలో వినిపిస్తున్న అభిప్రాయాల ప్రకారం, తనకు అనుకూలంగా పనిచేసే అధికారులను స్టేషన్‌లో కొనసాగించాలనే ఉద్దేశం, తన ఆదేశాలకు వ్యతిరేకంగా లేదా స్వతంత్రంగా పనిచేస్తున్న అధికారులను పక్కకు పెట్టే ప్రయత్నం, స్టేషన్‌లో జరిగే కొన్ని వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే అసంతృప్తి, ఒకే సర్కిల్‌లో ఎక్కువకాలం పనిచేయడం వల్ల వ్యక్తిగత వర్గాలు ఏర్పడటం, స్టేషన్ పరిపాలనపై పూర్తి నియంత్రణ కలిగి ఉండాలనే ఉద్దేశం వంటి కారణాలు ఉండే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అయితే ఇవన్నీ అధికారికంగా నిర్ధారించబడిన విషయాలు కాకపోయినా, ప్రస్తుతం శాఖలో ఈ అంశంపై చర్చ మాత్రం కొనసాగుతోంది. ఇద్దరు ఎస్ఐలను టార్గెట్ చేస్తున్నారనే భావన సిబ్బందిలో ఏర్పడితే, అది శాఖలో మనోభావాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని కూడా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దిగువ సిబ్బంది అయోమయంలో పడితే స్టేషన్ పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని, అంతర్గత విభేదాలు బయటకు రావడం వల్ల ప్రజల్లో కూడా పోలీస్ శాఖపై నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు.




ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ఈ సర్కిల్ పరిస్థితిపై దృష్టి పెట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకుని అవసరమైతే పరిపాలనా పరమైన మార్పులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఒకే సర్కిల్‌లో ఎక్కువకాలం పనిచేయడం వల్ల వ్యక్తిగత ప్రభావాలు పెరిగే అవకాశం ఉన్నందున, సమయానుకూలంగా బదిలీలు చేయడం ద్వారా ఇలాంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమన్వయం, పారదర్శకత చాలా ముఖ్యమైనవి కాబట్టి అధికారుల మధ్య అంతర్గత విభేదాలు ప్రజా సేవపై ప్రభావం చూపకుండా ఉన్నతాధికారులు సమయానికి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ సర్కిల్‌లో జరుగుతున్న పరిణామాలు ఏ దిశగా వెళ్తాయో, ఇద్దరు ఎస్ఐల భవిష్యత్తు ఏమవుతుందో అనేది ఆసక్తికరంగా మారింది.

# డీజే లకు అనుమతి లేదు. ఎస్సై అజయ్ కుమార్




**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;** మండల వ్యాప్తంగా డీజే లకు అనుమతి లేదని ఎస్సై అజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూగురువారం మండల పరిధిలోని శ్రీ రంగ పురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా డీజే పెట్టిన వారి పైన కేసు నమోదు చేసి వెహికల్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. .సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం మండలంలో డీజే లకి అనుమతి లేదు అని ఎవరైనా డీజేలు పెట్టినట్లయితే కేసులు నమోదయితాయి అని మరియు డీజే వెహికల్, డీజే పెట్టిన వారిపైన చర్యలు తప్పవని. కావున మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# సంక వరలక్ష్మికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు

## - పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

**అశ్వారావుపేట ఏప్రిల్ 03 ప్రజా దర్బార్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలానికి చెందిన బారాసా నాయకుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ తల్లి సంక వరలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బారాసా నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పార్టీ రాష్ట్ర నాయకుడు, ఆర్థికవేత్త ఏనుగుల రాకేష్ రెడ్డి శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి సంకా వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాసాని నాగ శేష పద్మ చంద్ర మోహన్ ల నివాసానికి వెళ్లి స్థానిక నాయకులతో కొంతసేపు ముచ్చటించారు. అదే సమయంలో బారాస నాయకుడు జజ్జువరపు శ్రీరామ్ మూర్తి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో గత బారసా ప్రభుత్వ కాలంలో చేపట్టిన పనులు తప్ప కొత్తగా అభివృద్ధి కార్యక్రమాలు లేవని విమర్శించారు. గతంలో ఏర్పాటైన ఆర్టీవో కార్యాలయం ప్రస్తుతం



మూతపడినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటి గురించి ప్రస్తావించలేదని, గ్రామ సభలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడలేదని విమర్శించారు. కొంతమంది అధికారులు కూడా అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2028లో బారసా పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 3(ప్రజాదర్బార్)**దౌల్తాబాద్ మండలంలోని దీపయంపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్, పశువైద్యాధికారి డాక్టర్ పరశు రాం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి పరుశురాం తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నిర్దేశిత తేదీల ప్రకారం పశువైద్య సిబ్బంది వెళ్లి పశువులకు టీకాలు వేయనున్నారు. రైతులు తమ పశువులను ఈ వ్యాధి నుండి రక్షించుకోవడానికి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. గాలికుంటు వ్యాధి సోకినట్లయితే పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవడం అవసరమని తెలిపారు. కాబట్టి మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి పశువుకు టీకా వేయించుకోవాలని



పశువైద్య సిబ్బంది కోరారు.గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్ మాట్లాడుతూ, పశువులు రైతుల ఆర్థిక బలం కాబట్టి వాటి ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న టీకా కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్కూరి శ్రీశైలం, వార్డు మెంబర్లు, నాయకులు, వైద్య సిబ్బంది నర్సింలు, శామయ్య , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**జన్నారం, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్)**జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పోలీసులు ఈ రోజు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తం అప్రమత్తంగా ఉండాలన్నారు . ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో ప్రజల సొమ్మును కాజేస్తున్నారు . అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు మరియు లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు . బ్యాంక్ అధికారులు ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు అడగరని, ఓటిపిలు, ఏటిఎం పిన్ నంబర్లు మరియు ఇతర ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదని తెలిపారు . ఆన్‌లైన్ లోన్లు, లాటరీలు, తక్కువ ధరకే వస్తువులంటూ వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని కోరారు.సోషల్ మీడియా వినియోగంలోనూ తగిన జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత ఫోటోలు మరియు సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయకూడదని పోలీసులు వివరించారు. ఖాతాల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లను




పెట్టుకోవాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా లేదా ఆన్‌లైన్ మోసానికి గురైనా ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, ప్రయాణికులు, ప్రజలు పాల్గొన్నారు, ప్రజలందరూ పోలీసుల సూచనలను పాటిస్తూ సైబర్ నేరాల నియంత్రణకు సహకరించాలని తెలిపారు .

# కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఇల్లు నిర్మించుకున్న ఊయికే సుభద్ర..

## - సందర్శించి సుభద్రం సత్కరించిన జిల్లా కలెక్టర్...



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03:**ఆదిలాబాద్ జిల్లా బజారహత్నూర్ మండలం జాతర్ల గ్రామంలోని రామ్ నగర్ హాబిటేషన్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రత్యేక చొరవతో మంజూరు చేసిన ఊయికె సుభద్ర నూతనంగా నిర్మించుకున్న ఇంటిని ఆయన సందర్శించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ ఆమెను శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు.అయితే ఆనందంతో బొబ్బితబ్బిబ్బైన సుభద్ర కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ క్రమంలో ఆమె పరిస్థితులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శ్యామ్ సుందర్, హోసింగ్ ఏఈ జలబ, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవా పరమోధర్మ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**అల్వాల్, ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్):** వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో సేవా పరమోధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయమని అలవాల్సిఐ ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం అల్వాల్ పట్టణ పరిధి మచ్చ బొల్లారం ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండల సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం సేవా భావానికి నిదర్శనమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గైక్వాడ్, ప్రకాష్ పట్వాస్కర్, అభినాష్, అజిత్, రాజులాల్, సుధాకర్, జగన్ మోహన్ రెడ్డి, శ్రీను, లింబగౌడ్, పద్మిని, గాయత్రి, సోఫ్ని జాధవ్,



హితేష్, రేఖ, ఆకాశ్, శంకర్ బట్టి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తం

**అల్వాల్, ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్):** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 9 మందికి రూ.3,72,000 విలువైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అందులో 133 మాచబొల్లారం డివిజన్‌కు చెందిన



నలుగురికి రూ.1,47,000, 135 వెంకటాపురం డివిజన్‌కు చెందిన ఐదుగురికి రూ.2,25,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్, సురేష్, మోసిన్, సోమయ్య, రాజు, అరవింద్, పవన్ కుమార్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయ ను విమర్శించే స్థాయి నీది కాదు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్)**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కా లక్ష్మణాచారి భవన్ లో సిపిఐ కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఏం బాల నరసింహ హాజరై మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఎన్నికల ప్రచార నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రచారకార్యక్రమంలో పాల్గొని సినిమా డైలాగులతో ఎల్ డి ఎఫ్ కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్లు అని మాట్లాడడంమతిలేకుండామాట్లాడుతున్నారని అన్నారు, కేరళ సీఎం పినరాయి విజయను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకటే అని అనడం సరైన విధానం కాదని అన్నారు, ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మా బడే బాయి అని మాట్లాడిన మాటలను కేరళ ప్రజలు మర్చిపోలేదని మేనిఫెస్టో విడుదల చేస్తూ యుడిఎఫ్ గ్యారంటీల అమలుకు నేను పూచి అని ప్రకటించడం 2026 లో పెద్ద జోక్ గా చెప్పుకోవచ్చు తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుపైన కేరళ ముఖ్యమంత్రి మంత్రులు వచ్చి పథకాలను పరిశీలించుకోవచ్చు అని సవాలు చేశారు, ఎన్నికల ఇచ్చినటువంటి హామీలను ఏమైనా కల్యాణ లక్ష్మికి తులం బంగారు ఇచ్చారా ఎకరానికి రైతు భరోసా 15 వేల రూపాయలు ఇచ్చారా రైతులకు రుణమాఫీ రెండు లక్షలు పూర్తయిందానిరుద్యోగులకు జాబు క్యాలెండర్ విడుదల చేశావామహిళలకు 2,5000 రూపాయలు బ్యాంకులలో వేశారా సామాజిక పింఛన్లు 4000 రూచేసినవా అంబేద్కర్ అభయస్థాన్ని ఒకరి కన్నా అమలు చేసినారా, 6 గ్యారంటీలు ఏ గ్రామంలో అయినా లేదా మీ సొంత గ్రామంలో అయినా పూర్తిస్థాయిలో అమలు చేశారా అమలు చేసి ఉంటే మేము కేరళ మంత్రులు అవసరం లేదు, తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీలు ఎక్కడికి రానికైనా సిద్ధంగా ఉన్నారు,అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలి ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డిపై మాటలను అదుపులో ఉంచాలని చర్యలు తీసుకోవాలనీ ఈయన మాటల వలన దేశవ్యాప్తంగా



కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆయన అన్నారు, ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, హెచ్ ఆనంద్ జి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేసు మల్ల శివకృష్ణ, నాగర్ కర్నూల్ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, కొట్ర శేఖర్,గొర్ల త్యం, ఈర్ల హుస్సేన్, బాల పీరు, విజయ్, తదితరులు పాల్గొన్నారు,

# హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల జన్మదిన వేడుకలు



**హాలియా ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజాదర్బార్):**–నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి ని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, నకిరేకంటి సైదులు, షకీల్, షాహిద్, జానీ, నయీమ్, ముతహార్, గౌస్, ఖదీర్, అబ్రార్, అల్లావుద్దీన్, షకీల్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురుడు పోసిన డాక్టర్ వినయ్ కుమార్

**మునగాల, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్)** మండల పరిధిలోని జగన్నాథ పురం గ్రామానికి చెందిన వెంపటి వీరబాబు కూతురు లక్ష్మీ భవానీకి కూతురు లక్ష్మి భవానికి అకస్మాత్తుగా నొప్పులు రాగానే గ్రామ ఏఎన్ఎం నర్సమ్మ ను సంప్రదించగా వెంటనే వారు డాక్టర్ కు విషయాన్ని వివరించగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న డాక్టర్ వినయ్ కుమార్ హాస్పటల్ సిబ్బందికి చెప్పి డెలివరీ ఏర్పాటు చేయమని చెప్పారు. వెంటనే లక్ష్మి భవాని ని హాస్పటల్ కు తీసుకురాగా డాక్టర్ ఆపరేషన్ థియేటర్ కు తీసుకువెళ్లి నార్మల్ డెలివరీ చేశారు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారన్నారు. అనంతరం డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, రేపాల ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్న గర్భిణీ స్త్రీలు పిహెచ్సిలోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు. ఇది తెలియక కొంతమంది పెద్ద ఆసుపత్రులకు వెళ్లి మాయ మాటలు చెప్పగానే పెద్ద ఆపరేషన్ కు వేలకు వేలు డబ్బులు



ఖర్చు పెట్టి ఆపరేషన్ చేయించుకుంటున్నారు. డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ దావాఖాన లోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దావకాన డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ ఆఫీసర్ సునీత. ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, నరసమ్మ, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి పిఎస్సి సిబ్బంది పాల్గొన్నారు.

# నాగిళ్ల చెరువు రీ సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలి..చెరువు భూములు రిజిస్ట్రేషన్ కాకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి .. రాజు గౌడ్

**మాడుగుల ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్)**అప్పారెడ్డిపల్లి నాగిళ్ల మధ్యలో వున్న నాగిళ్ల గ్రామ పంచాయతీలోని నాగుల చెరువులో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఒకరు ఖడీలు వేసి వ్యవసాయం చేస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు పాలకూర్ల రాజు గౌడ్ ఆరోపించారు ,ఇరిగేషన్ చట్టాల ప్రకారం చెరువులో నీళ్లు లేని సమయంలోనే రైతులు ఒక పంట వేసుకోవచ్చని ఇరిగేషన్ భాషలో దీని ఏక్ ఫసల్ అంటారు కానీ అక్కడ కట్టలు కట్టి వ్యవసాయం చేస్తున్నారు. చెరువు భూములు చాలావరకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయకుండా ప్రొహిబిటెడ్ లిస్ట్ లో ఉంటాయి కానీ ఇక్కడ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏవిదంగా కొన్నారో రెవిన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆయన, డిమాండ్ చేశారు. ఇదే వ్యాపారి అప్పారెడ్డిపల్లి చెరువు అలుగు దగ్గర



కూడా ఫెన్సింగ్ వేశాడని, దానిపైన పూర్తి విచారణ చేసి మొత్తం చెరువు భూమిని రీ సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని , దానిలో ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ సర్వే నంబర్లు ప్రజలకు తెలియచేయాలని, కడీలు వేసిన రియల్టర్ నెమ్మదిగా జాలి వేసి కబ్జా చేసే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి అవి తొలగించాలని అదేవిదంగా చెరువుగా గుర్తించిన భూములలో రిజిస్ట్రేషన్ లావాదేవీలు జరిగితే కొన్నవారు అంత డబ్బు పోసి ఒక్క పంట వేసుకోవటానికి లేదా రెజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచటానికి కొనరు, ఎదో విదంగా చెరువును విధ్వంసం చేస్థానికే చేస్తారు కాబట్టి రిజిస్ట్రేషన్ కాకుండా భూములను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# జేత్వాన్ బుద్ధ విహార్ లోలి లిచత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

**కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ ఏప్రిల్03( ప్రజాదర్బార్)** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం చత్రపతి శివాజీ మహారాజ్ గారి 346వని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం త్రి సరణ్ పంచశీల, ఎబుఃఝ వందన ఆలపించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా చత్రపతి కొనసాగించిన పరిపాలన, బ్రిటిష్ వారి నుండి భారతేశానికి పట్టిన బానిస సంఖ్యల విముక్తి కోసం చత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన పోరాటాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, భారతీయ బౌద్ధ మహా సభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, దుర్గం దొందుజి శ్యామ్ రావు, కార్యదర్శి ప్రతాప్



రాంటేంకే, మొట మహర్ల శ్యామ్ రావు లహుకి దుర్గే, రాజేశ్వర్ ఉప్రె,బౌద్ధ ఉపాసకులు పాండుజి, నాయకులు బలవంత,ప్రకాష్,సమత సైనిక దళ్ యువకులు స్వాగత్,ప్రశాంత్, తిరుపతి,సురేష్, ప్రవీణ్,పలక్రావు, ప్రసాద్ వేకటి లు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవాలు

**అల్వాల్, ఏప్రిల్ 3 (ప్రజాదర్బార్):** అల్వాల్ పట్టణ పరి ధి సిటిజన్ కాలనీలోని స్వయంభు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో భగవద్గీత శ్లోకాల పఠనం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అలాగే భగవద్గీత శ్లోకాలపై, రామాయణం అంశాలపై పిల్లలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంటింటా భగవద్గీత కార్యక్రమంలో భాగంగా భక్తులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం హనుమాన్ శోభాయాత్ర జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు భోగా విష్ణుమూర్తి, ఆలయ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, రవీందర్ రావు, శశికుమార్, గంగాధర్, మల్లికార్జున రెడ్డి,



నర్సింహా రెడ్డి, డాక్టర్ గరిమా, నాగఫణి, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి, రాజేశ్వర్ రావు, సాయిరామ్, మురళీధర్, భాను చందర్, సాయి మనోజ్, మురళీధరుడు, రాజేష్, సత్యపాల్ రెడ్డి, కేశవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 9వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**బూర్గంపాడు ప్రజాదర్బార్ ఏప్రిల్** 3ఐటిసి లో కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగే వరకు దీక్షలు సాధిస్తామని కొనసాగిస్తామని కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ స్పష్టం చేసింది. కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం 9వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరాయి. కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ యాకూబ్పేషాల ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో తేజావత్ నరేష్, కట్టా విశ్వేశ్వరరావు, నర్సింహారావు, ఆంబోతు సురేష్, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, కాటం పాపిరెడ్డిలు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలం గడువు పూర్తయి నాలుగు రోజులు కావస్తున్నా ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్టు కార్మికులతో కలిసి చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చొరవ చూపించాలని, చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు రామిశెట్టి లక్ష్మి, చుక్కపల్లి బాలాజీ, దాసరి ప్రశాంతా న్నయుడు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన కూడళ్ళలో సూచికలు ఏర్పాటు చేయాలి - అన్నెపర్తి యాదగిరి

**చండూరు ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్)** చండూరు మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి పై ప్రధాన కూడళ్ళలో అతివేగంగా వాహనాలు నడపడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి అన్నారు. పెట్రోల్ బంక్ నుండి డాన్ బోస్కో కళాశాల టర్నింగ్ వరకు అనేక కూడళ్ళలో ప్రజలు, వాహనదారులు రోడ్డు దాటడం, వాహనాలు యూటర్న్ చేసుకోవడం జరుగుతుందని అలాంటి పరిస్థితుల్లో సర్కిళ్ళ దగ్గర అతివేగంగా బైక్ లు ఇతర వాహనాలు రాకపోకల వల్ల ఎప్పుడు ఏ ప్రమాధం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, తక్షణమే



సూచిక బోర్డులు, రోడ్డు దాటే దగ్గర క్రాసింగ్ గీతలు, లైటింగ్ తో కూడిన ప్లాస్టిక్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాద నివారణా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు మీద మట్టి, ఇసుక చేరడంతో బైక్ ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయని, టర్నింగ్ ల దగ్గర సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల ఇటీవలే డివైడర్ కి కారు డీకొట్టి నాసిరకంగా నిర్మించిన రాతి గోడ కూలిందని, పెను ప్రమాదాలు సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యలు కాకుండా, ప్రమాదాలు జరగకుండా తక్షణమే నివారణా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులను, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పామాయిల్ ధర పెరుగుదలతో మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

**అశ్వారావుపేట ఏప్రిల్ 3 ప్రజాదర్బార్** పామాయిల్ గెలల ధర పెరుగుదలపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ధర రూ.21,546 నుంచి రూ.23,005కు పెరగడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పామాయిల్ రైతు సీనియర్ రాజకీయనాయకులు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ, పామాయిల్ పంటకు మెరుగైన ధర లభించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కృషి కీలకమని కొనియాడారు. రైతులకు ఇది కల్పవృక్షంలా మారిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మురళి, మరుతి వసంతరావు, నల్లపు రామారావు, ఉప్పల



ప్రసాద్, పొట్టా రాజులు, బిర్రం ఉదయ్కుమార్, రొయ్యల సత్యనారాయణ, ఉప్పల నాగు, సింగల్ దేవి దుర్గారావు, కక్కిరాల నాగరాజు, గాలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులన్నీ సిసి రహదారులు గా మారుస్తాం

## - సర్పంచ్ మందా నాగరాజు

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 03** బూర్గం పహాడ్ గ్రామప ంచాయతీలో రహదారులన్నీ సీసీ రహదారులుగా మారుస్తాం అని సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. బూర్గంపహాడ్ పంచాయితీ పరిధిలోని గౌతంపురం ఎస్సీ కాలనీలో రూ 8.5లక్షల వి బి జి రామ్ జి నిధులతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో బూర్గంపహాడ్ పంచాయితీలో మట్టిరోడ్డు అనేది కనపడకుండా సిసి రహదారులు గా మారుస్తామని, పక్కా డ్రైనేజీలను



నిర్మిస్తామని అన్నారు. పరిశుభ్రత పారిశుధ్యం విషయంలో రాజీ పడేది లేదని పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనగ కిరణ్, స్థానికులు పాల్గొన్నారు.

# తోగ్గూడెం గ్రామపంచాయతీలో రహదారి పనుల పరిశీలన

**పినపాక, ఏప్రిల్ 03, ప్రజాదర్బార్:** పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రహదారి నిర్మాణ పనులను సంబంధిత శాఖ డీఈ పార్వా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, వేగం, పనుల పురోగతిపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. రహదారులు గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ అచ్చ నవీన్ కూడా పాల్గొని, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. గ్రామ ప్రజలకు మెరుగైన



రవాణా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృషితో భీమ్గూడలో కొత్త బోర్వెల్

**జైనూర్,సిర్పూర్ (యు), ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 3:** మండలంలోని రాగాపూర్ పంచాయతీ పరిధిలోని భీమ్గూడలో తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్వెల్ ఏర్పాటు చేసినట్లు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, రాగాపూర్ సర్పంచ్ ఆత్రం విజయలక్ష్మి తెలిపారు. ఈ బోర్వెల్ ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృషి చేశారని వారు పేర్కొన్నారు. శుక్రవారం చైర్మన్, సర్పంచులు భీమ్గూడ గ్రామాన్ని సందర్శించి నూతనంగా ఏర్పాటు చేసిన బోర్వెల్ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన



సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు ఆత్రం విజయలక్ష్మి, ఆత్రం మీరా, జాలింషా, గణపత్ రావు, మడావి లక్ష్మణ్, సెడమకి జానేరావు, మెస్రం భూపతి, ఆత్రం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**– సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి**
**– కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
**– తెలంగాణలో ఏది పూర్తిగా అమలు చేశారు ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు చెప్పాలి**

హైదరాబాద్ , ప్రజా దర్బార్ : ఏప్రిల్ 3
కేరళం ప్రజలకు అత్యంత ముఖ్యమైన విషయం తెలియజేసేందుకు ఈ లేఖ రాస్తున్నాను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. కేరళం ప్రజలు చాలా తెలివైన వారు, విద్యావంతులు, రాజకీయ చైతన్యం కలిగిన వారు. రానున్న ఎన్నికల్లో అత్యంత జాగ్రత్తగా ఆలోచించి మీరు ఓటేస్తారన్న నమ్మకం మాకుంది. అయితే కొందరు పొలిటికల్ టూరిస్టులు రాష్ట్రానికి వచ్చి కల్లబొల్లి మాటలతో మిమ్మల్ని మాయ చేయాలని చూస్తున్నారు. వారి వలలో పడొద్దని చెప్పడానికే ఈ లేఖ రాస్తున్నాను. ఏప్రిల్ 1వ తేదీన (సరిగ్గా ఏప్రిల్ ఫూల్స్ డే) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేరళం వచ్చి.. తెలంగాణలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతిస్తున్నారనిఊదరగొట్టరు. కేంద్ర మంత్రిగా, తెలంగాణ నుంచి పార్లమెంటు సభ్యుడిగా అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా మీకు కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను.
మహిళలు, యువత, పేదల కోసం 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ హామీలను అమలు చేస్తామంటూ వార్తాపత్రికల్లో విపరీతమైన ప్రకటనలు గుప్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా వంటి నేతలు వచ్చి హామీల అమలుపై బహిరంగ సభల్లో ఊదరగొట్టారు. రైతులకు ప్రతి ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. సుమారు 75 లక్షల రైతులకు, కౌలు రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. కానీ ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడా ఈ సాయం అందలేదు. 10 పంటలకు కనీస మద్దతు ధర పెంచుతామని, వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామన్న హామీ పత్తా లేకుండా పోయింది. దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు.
మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500, కల్యాణమస్తు పథకం కింద 10 గ్రాముల బంగారం, రూ. 1 లక్ష ఆర్థిక సాయం ఇస్తామని చెప్పారు. ఈ హామీ అమలు చేయకుండా దాదాపు 1.02 కోట్ల మహిళలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోంది.
విద్యాభరోసా కార్డు ద్వారా రూ. 5 లక్షలు ఇస్తామన్న హామీ ఇప్పటివరకు జాడ లేకుండా పోయింది. అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ ఊసే లేదు.
గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించి అపాయింట్మెంట్ లెటర్లు ఇస్తూ గొప్పలు చెప్పుకోవడం తప్ప.. ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. నిజంగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తారని నమ్మిన నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు. కనీసం నిరుద్యోగులకు ఇస్తామన్న రూ. 4 వేల నిరుద్యోగ భృతి మాయమైపోయింది. పెన్షన్లను రూ. 2 వేల నుంచి రూ. 4 వేలకు పెంచుతామని, వికలాంగులకు రూ. 6 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ గాలికొదిలేశారు. హెల్త్ కేర్, ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్ హామీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపైనే ఆధారపడుతోంది. ఇదంతా కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీశారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా పరిపాలన సాగిస్తూ.. రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు. ప్రస్తుతానికి రాష్ట్ర అప్పులు దాదాపు రూ. 10 లక్షల కోట్లకు పెరిగాయి. మూసీనది అభివృద్ధి పేరిట ఇళ్లు కూలుస్తూ.. పేదలను రోడ్డుపైకి లాగుతున్నారు. గాంధీ విగ్రహం నిర్మించేందుకు ఇళ్లను కూల్చేస్తూ.. కన్నీళ్లు పెట్టిస్తున్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మళ్లిస్తున్నారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములను లాక్కొనే ప్రయత్నం చేసి, బీజేపీ తీవ్రంగా ప్రతిఘటించడం, హైకోర్టు మొట్టికాయలు వేయడంతో వెనక్కి తగ్గారు.



ప్రభుత్వ ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. 2023 ప్రా=జ ఇప్పటివరకు అమలు కాలేదు. ఉద్యోగులు వీటికోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. రిటైర్మెంట్ సమయంలో ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో అవసరానికి డబ్బులు అందక.. పదుల సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారు. థ్రిఫ్ట్ సేవింగ్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయి.
తెలంగాణ ప్రజల అనుభవం దేశానికి ఒక పాఠం లాంటిది. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు సరైన ప్రణాళిక లేకుండా అలవిమాలిన, అమలు చేయలేని హామీలు ఇచ్చి.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలను, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించే దిశలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది. తెలంగాణలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా అక్కడ వాలిపోతూ.. అక్కడి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ మహారాష్ట్ర, బిహార్ ఎన్నికల్లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. అక్కడి ప్రజలు కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారు. చైతన్యవంతమైన కేరళం ప్రజలు.. ఇలాంటి పత్రికా ప్రకటనలు, చవకబారు ప్రకటనలను, నమ్మకం ద్రోహం చేసే రేవంత్ రెడ్డి లాంటి వారు చెబుతున్న అబద్ధాలను అర్థం చేసుకుని.. తెలివిగా ఓటేయాలని కోరుతున్నాను. ఇదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే కేరళ ప్రజలకు న్యాయం చేస్తుందని, సుపరిపాలన అందజేస్తుందని మీకు మరోసారి గుర్తు చేస్తున్నాను. ఈసారి బీజేపీ నేతృత్వంలోని కూటమికి ఓటేసి.. కేరళం ప్రజలకు మనస్ఫూర్తిగా సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 03(ప్రజాదర్బార్)
మండల పరిధిలోని వేల్పుపల్లి గ్రామానికి చెందిన బరిగే భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ శుక్రవారం బాధితుడి నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్ అంత్యక్రియల నిమిత్తం తన వంతు సహాయంగా రూ. 5,000 నగదును సర్పంచ్ వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కృపా ప్రార్థన మందిరం లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు.



చండూరు ఏప్రిల్ 03 (ప్రజా దర్బార్)
గుడ్ ఫ్రైడే సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కృపా ప్రార్థన మందిరం లో క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మనోహర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు భూమిపై జీవించి, చివరికి సిలువపై మరణించి పాప విమోచనకు మార్గం చూపాడని వివరించారు. యేసును సొంత రక్షకుడిగా అంగీకరించి పాపాలను విడిచిపెట్టడం ద్వారా రక్షణ లభిస్తుందని తెలిపారు. క్రైస్తవులు మధ్యాహ్నం వరకు ఉపవాసం ఉండి ఆరాధనలు నిర్వహించారు.

# జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం.

**– ముఖ్యతిథులుగా హాజరైన టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, కార్మిక, మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు.**
**– పాల్గొన్న ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావాద్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.**

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 03 (ప్రజాదర్బార్ )
క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని స్థానిక ఏంఎన్ఆర్ గార్డెన్లో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం
ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడిగా ఎన్నికైన పిన్నింటి రఘునాథ రెడ్డి తోపాటు, నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రమాణ స్వీకరణ చేయించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా పని చేయాలని కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీలో సీనియారిటీ ప్రతిపాదికనే పదవులు ఇవ్వడం, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. గ్రూప్ రాజకీయాలకు తావివ్వకుండా వాటిని పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ పది ఏండ్ల పాలనలో చేసిన అరాచకాలు కాంగ్రెస్ పార్టీ ఎత్తి చూపించందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణల ను తిప్పి కొట్టాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ పథకాల్లో భారీ స్కాం జరిగింది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అప్పుల రాష్ట్రం గా మార్చిందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కూడా ప్రజలకోసం సంక్షమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నారు. గత ప్రభుత్వం లో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం. గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయలను వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ల కుటుంభం త్యాగాల కుటుంబమని, పార్టీ కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు.
పిసిసి ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అక్రమ కేసులు కూడా అనుభవించారన్నారు. కిందిస్థాయి కార్యక్తల వల్లే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని తెలిపారు.
ఈ కార్యక్రమలో మంచిరాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు దేశం లో కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, 65 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలన లో చేయలేని అప్పులు ఒక్క బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో 8 లక్షల రూపాయల అప్పులు చేసిందని గుర్తుచేశారు.



గత ప్రభుత్వం చేసిన అప్పుల కు వడ్డీలు కడుతూనే ప్రజలకు పలు సంక్షమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నదాని తెలిపారు.
గత ప్రభుత్వంలో బియ్యం అక్రమ స్మగ్లింగ్ నడిచింది.
బిఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ అక్రమంగా వేల కోట్ల రూపాయలను సంపాదించుకున్నారని, దోచుకున్న సంపాదనలతోనే కేసీఆర్ కుటుంబంలో తగాదాలు జరుగుతున్నాయని అన్నారు. కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల పేరిట రాజకీయాలు చేస్తుందని, రెండుకోట్ల ఉద్యాగాలిస్తామని ఇప్పటికి ప్రజలను మోసం చేస్తుందని, దేశ వ్యాప్తంగా పేదలకు సన్న బియ్యం బిజెపి ప్రభుత్వం ఎందుకివ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వొడిదుడుకులను దాటుకుంటూ, పేదల సంక్షేమ పథకాలను పూర్తిచేసుకుంటూ, ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ఇప్పుడిప్పుడే గాడిలోపెడుతున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరి సచిన్ సావాదు, మంచిర్యాల నియోజక వర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సి పురాణం సతీష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గిన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోరుకు మరమ్మతులు చేయించిన సర్పంచ్




పెంచికల్పేట్, ఏప్రిల్ 3, ప్రజాదర్బార్ :
పెంచి కల్ పేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోరు చెడిపోవడంతో విద్యార్థులు, సిబ్బంది నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్కపల్లి గ్రామ సర్పంచ్ భక్తురామ్ చందర్ తక్షణమే స్పందించి స్వయంగా అక్కడికి చేరుకుని బోరు మరమ్మతు పనులను చేపట్టించారు. బోరు త్వరితగతిన సరిచేయబడడంతో నీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# "ఉర్దూ ఘర్ వద్దు.. అంబేద్కర్ కళాభవన్ ముద్దు"

**ఏప్రిల్ 18న పూలే – అంబేద్కర్ 6వ జాతరను విజయవంతం చేద్దాం**

మహబూబ్‌నగర్, ఏప్రిల్03(ప్రజాదర్బార్):–మహనీయుల ఆశయ సాధనలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే పూలే – అంబేద్కర్ జాతర ఈ ఏడాది కూడా ఏప్రిల్ 18న అత్యంత వైభవంగా జరగనుంది. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ మరియు ఫార్మ్‌ప్లెట్స్ ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విడుదల చేశారు. – ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల పవిత్ర పండుగగా ఈ జాతర నిలిచిందని, మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ వారిని స్మరించుకోవడం అభినందనీయమని అన్నారు.
– ఏప్రిల్ 18న జరిగే ఈ జాతరలో బహుజనులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.





– ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింలు, కార్యనిర్వహణ అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు మాదిగ, జాతర అధ్యక్షులు గువ్వలలక్ష్మణ్, ప్రధానకార్యదర్శిబోరు కృష్ణయ్య – కోడుపర్తి రాములు, సింగపాక జంగయ్య, ఉండితాల వెంకటయ్య, రవికుమార్, విద్యావతి, యాదమ్మ, జోడు ఆంజనేయులు, భక్తుమల్ల శివకుమార్, కొత్త నర్సింలు, జయన్న, కర్రెమ్ అంజి, రామాంజనేయులు, టీచర్ నరసింహులు, కేశవులు, కామారం నరసింహులు తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులలో గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమం

పెంచికల్పేట్, ఏప్రిల్ 3, ప్రజాదర్బార్ :
పెంచికల్ పేట్ మండలంలోని మురళిగూడ, జిల్లేడ గ్రామాల్లో పశువులలో గాలి కుంటు వ్యాధి నివారణ కోసం టీకాల కార్యక్రమం శుక్రవారం సర్పంచ్ పోరితేటి వెంకటేష్, మండల పశువైద్య అధికారి డాక్టర్ రాకేష్ తో కలసి ప్రారంభించారు. నాలుగు నెలల వయస్సు పైబడిన పశువులు, గేదెలకు ఈ టీకాలు వేశారు.
ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ రాకేష్ టీకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పశువులను వ్యాధుల నుంచి రక్షించేందుకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది ఆనంద్ రావు, శివ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

పెంచికల్ పేట్ , ఏప్రిల్ 3, ప్రజాదర్బార్ :
కమ్మర్ గాం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ కొండ్రా సులోచన––భాస్కర్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామాభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడంతో పాటు, గ్రామంలో రోడ్లు, చెరువులు, కాలువలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుందని వివరించారు.
ఈ పనుల ప్రారంభంతో గ్రామంలో ఉపాధి అవకాశాలు




పెరుగుతున్నందుకు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

# అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భారీగా విరాళాలు

చండూరు ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్)
చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి దాతలు పెద్దమనసు చాటుకున్నారు. మొత్తం రూ. 8 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు కోడి శ్రీనివాసులకు అందజేశారు. ఇందులో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ రూ. 201116, నలపరాజు సతీష్ 50,116, భీమనపల్లి శేఖర్ 51,116, చందన స్టీల్ ట్రేడర్స్ (కర్నాటి వెంకటేశం, రమేష్) 1,01,116, గంజి యాదగిరి 51,116, జూలూరు ఆంజనేయులు 1,01,116, కోడి వెంకన్న 1,00,116, గుర్రం బిక్షమయ్య 51,000, జూలూరు శ్రీనివాసులు 1,00,016, చొప్పున ఆర్థిక సాయం అందించారు. దాతల సహకారంపై ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.



# ఎన్నికలు సాజావుగా జరిగేందుకు పోలీస్ పటిష్ట భద్రత.

**- 163 బిఎన్ఎస్ఎస్ అమలు, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్**



రామకృష్ణాపూర్ మార్చి 03 (ప్రజాదర్బార్ )

గత ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరగాల్సిన పాలజవర్గం ఎన్నిక కొన్ని అవాంతరాల సందర్భంగా వాయిదా పడ్డ విషయంలో తిరిగి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు జరుగనున్న నేపథ్యంలో ఎన్నిక పారదర్శకంగా, సాజావుగా జరిగేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆదేశాల మేరకు పట్టణంలో బారి పోలిస్ బందోబస్తు తోపాటు, జీవో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉందని ప్రజలు గమనించి ఉదయం ఆరు గంటలనుండి ,సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, అదే విదంగా ఆర్కేపి నుండి మంచిర్యాలకు వెళ్ళు ,మంచిర్యాలనుండి ఆర్కేపి కి వచ్చు వాహన దారులు, ఆటో కార్మికులు,గమనించి పోలీస్ వారు సూచించిన ఇతర దారులగుండా రాకపోకలు కొనసాగించాలని బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ కోరారు. పట్టణ ప్రజలు పోలీస్ వారికి సహజరించాలని కోరారు.

ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే అట్టి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎసిపి తోపాటు, మందమర్రి సిఐ పర్శ రమేష్,

# కమిషన్ పెంపు పై మీసేవ ఆపరేటర్ ల హర్షం

**కొత్త సిటిజన్ చార్టర్ అమల**




నిజామాబాద్ జిల్లా లో మీ సేవ ఆపరేటర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కమిషన్ పెంపుతో పాటు కొత్త సిటిజన్ చార్టర్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు జిల్లా మీ సేవ యూనియన్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని మీ సేవ ఆపరేటర్లకు సంబంధించిన రెండు యూనియన్లు టీఎంఓసిపి, ఏఎంసిఓఏ గత సంవత్సరం 2025 లో జేఏసీగా ఏర్పడ్డాయి. గత పది సంవత్సరాలుగా జిల్లా యూనియన్ సభ్యులు కలిసి కమిషన్ పెంపు కోసం కమిషనర్,ఐటీ సెక్రటరీ మరియు ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి,మీ సేవ సేవలపై కమిషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా కమిషన్ పెంపుకు సహకరించిన జిల్లా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అలాగే మీ సేవ కమిషనర్ రవి కిరణ్‌లకు జిల్లా యూనియన్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన కమిషన్ ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చింది. అదే రోజు నుంచి కొత్త సిటిజన్ చార్టర్ కూడా అమలులోకి వచ్చింది. ఏప్రిల్ 3,2026 రాత్రి 8 గంటల నుంచి ఏప్రిల్ 5,2026 ఉదయం 8 గంటల వరకు సాంకేతిక కారణాల వల్ల సేవల్లో అంతరాయం ఉండవచ్చని,ప్రజలు గమనించి సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు. ప్రభుత్వం మా సమస్యలను గుర్తించి కమిషన్ పెంచడం సంతోషకరం. భవిష్యత్తులో కూడా మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో జిల్లా మీ సేవ నాయకులు ఏ ఎం సి ఓ ఏ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల శ్రీనివాస్, టి ఎం ఓ ఏ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, పెద్దోళ్ళ కిషోర్, ధర్మానందం, జివిఆర్, శివకుమార్,విశ్వనాథ్, సంతోష్, మహమ్మద్ నజీర్ అహ్మద్, సయ్యద్ ఉబేద్ హైమద్, చింత రాజు, పెద్దోళ్ల రమేశ్వర్, తిరుపతి,పి శివకుమార్, పల్లికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీగాళ్లు ఎట్ కేటుగాళ్లు....!

**డబ్బు మోజులో ప్రజల ప్రాణాలు లెక్కచేయని వైనం...**

**హెచ్ ఫాస్ట్ అధికారుల దాడులలో విస్తుపోయే నిజాలు...**

**ఇవి తింటే ఉంటామా...పోతామా....?**




హైదరాబాద్,ఏప్రిల్ 3 (ప్రజా దర్బార్): హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ అధికారుల దాడులలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి రావడంతో నగర ప్రజలు ఇవి తింటే ఉంటామా...లేదా స్వర్గానికో, నరకానికో వెళ్లాల్సిన సమయం కంటే ముందుగానే వెళ్తామా అనే భయాందోళనకు గురవుతున్నారు. ఒకటా.. రెండా.. కల్తీ గాళ్ల డబ్బు మోజులో పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంఘటనలు. జియాగూడలో టాస్క్ ఫోర్స్, హెచ్ ఫాస్ట్ అధికారుల సంయుక్త దాడిలో కుళ్ళిన కోడిగుడ్లు, పదేపదే వాడిన నూనెతో తయారుచేసిన సుమారు 5 లక్షల విలువైన సమోసాలు పట్టుబడ్డాయి. అక్రమమైన పద్ధతిలో అపరిశుభ్రంగా తయారు చేస్తున్న నిందితుడు అబ్దుల్ రషీద్ ని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మూసాపేట భరత్ నగర్ లో 352 కిలోల కుళ్ళిన చికెన్ నీ అధికారులు స్వాధీనం చేసుకొని ఎస్ ఆర్ ఆర్ చికెన్ సెంటర్ యజమాని సూరజ్ పాల్ పై కేసు నమోదు చేశారు. మరోచోట జరిపిన దాడుల్లో సుమారు అర క్వింటాల్ పైనే కల్తీ నెయ్యిని అధికారులు పట్టుకున్నారు. ఇంచుమించు 18 లక్షలకు పైగా విలువైన ఈ కల్తి నెయ్యిని పామ్ ఆయిల్, వనస్పతి, ఇతర తక్కువ రకం పదార్థాలను ఉపయోగించి తయారు చేస్తున్నట్లు గుర్తించి నిందితుడిని అరెస్టు చేశారు. ఇంకోచోట ఎసిటిక్ యాసిడ్, సింథటిక్ రంగులు, గమ్ పౌడర్ తో తయారు చేస్తున్న సుమారు 1900 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును స్వాధీనం చేసుకున్నారు.

ఇదిలా ఉంటే నిన్న మొన్నటి క్రితం సుమారు 14 టన్నుల కుళ్ళిన మాంసాన్ని మంగళహాట్ ప్రాంతంలో అధికారులు పట్టుకున్నారు. 41 ఏళ్ల మహమ్మద్ అఫ్రోజ్ అనే నిందితుడు ఢిల్లీ, మహారాష్ట్ర, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల నుండి పాడైపోయిన మాంసాన్ని డబ్బు అత్యాశతో తక్కువ ధరకు తీసుకువచ్చి నగరంలోని హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్నచిన్న మాంసం దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

డబ్బుపై వున్న అత్యాశతో ప్రజల ప్రాణాలకే ముప్పు తెస్తున్న కల్తీగాళ్లు ఎట్ కేటుగాళ్లను ఉపేక్షించేది లేదని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి కుళ్ళిన మాంసం తినడం వలన ఫుడ్ పాయిజనింగ్ అయ్యి ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉందని, ప్రజలు బయట హోటల్ లో తినాల్సి వస్తే భోజనం నాణ్యతతో కూడినదా లేదా అనే విషయాన్ని గ్రహించాలని, అంతేకాకుండా ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ లైసెన్స్ ఆ హోటల్ కలిగి ఉందా లేదా అనే విషయాన్ని తప్పక గ్రహించాలని అధికారులు సూచిస్తున్నారు.





# ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు నివ్వాలి



యాదాద్రి(తుర్కపల్లి) ఎప్రేల్ 03(ప్రజాదర్బార్)

ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీకి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన నేపథ్యంలో మతోన్మాద, కార్పోరేట్ కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసి సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మికులు రైతులు, మహిళలు ,విద్యార్థులు, యువజనలు తదితర సంఘాలను నిర్మించి వెట్టి చాకిరి నిర్మూలనకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, మండల సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, మండల కార్యవర్గ సభ్యులు మన్నోజు సిద్ధి నరసింహ చారి, దుడుక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుళ్ళు వారి స్వంత జిల్లాల్లో పని చేయకూడదు అన్న నిబంధన ను ఎత్తి వేయాలి

**- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**- సీఎం రేవంత్ రెడ్డి ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి**



హైదరాబాద్, ప్రజా దర్బార్ : ఏప్రిల్ 3

ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుళ్ళ సాధారణ బదిలీలలో భాగంగా ఐదురోజుల క్రితం ఎక్సైజ్ శాఖ బదిలీ నిబంధనల ను విడుదల చేసింది. ఈ నిబంధన ల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్లు ఇప్పటి వరకు పనిచేస్తున్న, వారి స్వంత జిల్లాలలో పనిచేయకూడదని 8 (ట) క్లాజ్ ను చేర్చారు. కింది స్థాయి ఉద్యోగుల విషయం లో ఇలాంటి నిబంధన విధించడం సరైందనీ, ఈ నిబంధనలు ఎత్తివేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మీడియా ప్రకటనను విడుదల చేశారు. ఈ నిబంధన వల్ల సంగారెడ్డి జిల్లాలోని 150 మంది కానిస్టేబుళ్ల కుటుంబాలు,రాష్ట్ర వ్యాప్తంగా 3000 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రెండు సంవత్సరాల్లో రిటైర్ అయ్యే హెడ్ కానిస్టేబుళ్ళు సైతం ఈ నిబంధన వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. కుటుంబాలకు దూరంగా ఉండటం తో పాటు, వారి పిల్లల చదువుల పై సైతం తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుని మానవతా దృక్పథంతో ఈ 8 (ట) నిబంధను వెంటనే తొలగించాలని, ఈ విషయం లో పునరాలోచించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను ఆలోచించాల్సిన అవసరం ఉంది. సంగారెడ్డి జిల్లా లో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ళు 150 మంది నా దగ్గర కు వచ్చి నన్ను కలిసి వారి సమస్యను విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళమని వారు నాకు వ్విజ్ఞప్తి చేశారు. సమయాభావం ,అత్యవసర పరిస్థితి ఉన్నందున వెంటనే ఈ సమస్యను పరిశీలించి నిబంధన ను ఎత్తి వేయాలని , ఎవరికి ఇబ్బంది కలగకుండా బదిలీలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి లను మీడియా ముఖంగా కోరుతున్న ను

# దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే

**-పద్మావతి కాలనీలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



మహబూబ్‌నగర్. ఏప్రిల్. 03(ప్రజాదర్బార్):-

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని మహబూబ్‌నగర్ స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని పద్మావతి కాలనీలో ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కుర్వ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిజాం కాలంలో దొరల అరాచకాలకు, సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య చేసిన పోరాటాన్ని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు.

ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొంది సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా కుర్వ సంఘం అధ్యక్షుడు సుధ నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, బి.సి సంక్షేమ శాఖ అధికారి ఇందిర, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీ ఎస్సైలకు ఘన వీడ్కోలు

**--సేవలకు సత్కారం, ప్రజల అభినందనలు**



జైనూర్,సిర్పూర్ యు, ప్రజా దర్బార్ న్యూస్ ఏప్రిల్ 3:

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు)లో బదిలీ అయిన ఎస్సైలు రామకృష్ణ, గంగన్నలకు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. లింగాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఈ ఇద్దరు అధికారులకు బదిలీ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, సర్పంచులు కలిసి శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ రావు, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత రావు, జైనూర్ సిఐ రమేష్ మాట్లాడుతూ -- ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్సైలు రామకృష్ణ,గంగన్న శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేసి మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించారని, వారి సేవలు స్థానికులకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎస్సై రామకృష్ణ బెల్లంపల్లికి, ఎస్సై గంగన్న ఆసిఫాబాద్ ఎస్పీ కార్యాలయానికి బదిలీ కావడం సందర్భంగా ఈ సన్మానం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో కూడా ఇదే విధంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన ఎస్సైలు రామకృష్ణ,గంగన్న తమకు అందించిన గౌరవానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సహకారం తమకు ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం నాయకులు ఆత్రం ఓం ప్రకాష్,కుమ్రమ భీమ్ రావు, గణపత్ రావు,ఆత్రం మీరా, జాలింషా,అలాగే వివిధ గ్రామాల సర్పంచులు సెడమకి జానేరావు,మడవి లక్ష్మణ్,ఆత్రం విజయలక్ష్మి, బిర్షావ్,కురుకుటే ప్రహ్లాద్, భూపతి, పోలీసులు, నాయకులు పాల్గొన్నారు.

# రాసిమెట్ట ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ కలెక్టర్ హరిత

**--విద్యా నాణ్యత, సౌకర్యాలపై కఠిన సమీక్ష**







జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 3:

కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత శుక్రవారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాలలోని కూరగాయల నిల్వ గది, మరుగుదొడ్లు, స్నాన గదులను పరిశీలించారు. అనంతరం తాగునీటి సదుపాయం,విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెను ప్రకారం ఉన్నదా లేదా అనే విషయాలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్య బోధన సక్రమంగా జరుగుతున్నదా, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా అనే అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ నేరుగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం,శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలో ప్రతి అంశం క్రమబద్ధంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి చదివి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తనిఖీ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత గైర్హాజరుగా ఉండగా, ఆమెకు జ్వరం రావడంతో ఆసుపత్రికి వెళ్లినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థినీలు ఉన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com